RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 90 శనివారం, జూలై 19, 2025, పేజీలు - 8 వెల : 3/-




# కేసీఆర్ వల్లే పాలమూరు

## ప్రాజెక్టు పూర్తి కాలే: రేవంత్ రెడ్డి



**నాగర్ కర్నూల్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు–రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని అన్నారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం తన బాధ్యత అంటూ స్పష్టం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.మరో పదేళ్లు నేనే సీఎం అంతేకాదు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఉద్దేశిస్తూ 'నీ గుండె, నీ కుమారుడి గుండె మీద కూడా రాసుకో.. మరో పదేళ్లు నేనే సీఎంగా ఉంటా' అని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని హితబోధ చేశారు రేవంత్. 'నీకు దుఃఖమొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం' కానీ తెలంగాణ ప్రజల కోసం తాము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.రూ.200 కోట్ల వ్యయంతో. నాగర్‌కర్నూల్ జిల్లా జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు

### పరిష్కరించాలని చూస్తే తప్పుపడతారా

# జలవివాదంపై బండి సంజయ్



**జనగామ, జులై 18:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పు పడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడించారు. బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు అనుమానం వస్తోందని ఆరోపించారు.ఎందుకు అరెస్ట్ చేయలేదు?ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తా. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిపై చర్చిద్దామా?. ఇందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ సిద్ధమా?' అంటూ సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సర్పంచ్‌లు, ఎంపీటీసీలే తమ ప్రచార కర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టైందంటూ వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి రేపు (శనివారం) వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్‌లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్‌లోనూ కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు చెయ్ నేను ఏడ్చినట్టు చేస్తా' అనే ధోరణిలో ఉన్నారంటూ కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు చేశారు. బీసీలకు అన్యాయం.మరోవైపు బీసీలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. 42 శాతంలో 10 శాతం ముస్లింలే ఉన్నారని.. ఇప్పటికే ఉన్న 23 శాతంలో అదనంగా ఇచ్చేది ఐదు శాతమే అని అన్నారు. బీసీలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ప్రజాప్రతినిధులు కావాల్సిన బీసీల స్థానాల్లో ఎంఐఎం వాళ్లు అయ్యారన్నారు. ఇప్పుడు జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని.. దాంట్లో ముస్లింలను కలపొద్దనికేంద్రమంత్రిబండిసంజయ్‌డిమాండ్‌చేశారు.

# అధికారికంగా గుడ్‌బై

## ఇండియా కూటమికి ఆప్ షాక్



**న్యూఢిల్లీ:** ఇండియా కూటమికి ఆమ్ ఆద్మీ పార్టీ షాక్ ఇచ్చింది. లోక్‌సభ ఎన్నికల వరకూ తమ కూటమి పరిమితమని స్పష్టం చేసింది. ఆప్ పార్లమెంటు సభ్యుడు సంజయ్ సింగ్ నాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, ఇండియా కూటమి కింద 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్ కలిసి పనిచేశాయని, అయితే ఆ తర్వాత జరిగిన హర్యానా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలు సోలోగానే ఎన్నికల్లోకి దిగాయని చెప్పారు.'మేము చాలా స్పష్టంగా మా వైఖరి చెప్పాం. లోక్‌సభ ఎన్నికలకే ఇండియా కూటమి పొత్తులు పరిమితం. పార్లమెంటుకు సంబంధించి ప్రభుత్వం తప్పుడు విధానాలను మేము ఎప్పుడూ ఎండగడుతూనే ఉన్నాం. బీహార్, యూపీ, పూర్వాంచల్‌లో ఇళ్లు, దుకాణాలను బుల్డోజర్లతో కూల్చేస్తున్నారు. ప్రస్తుతం మేము ఇదే అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తనున్నాం' అని సంజయ్ సింగ్ చెప్పారు. ఢిల్లీలోని మురికివాడలను ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వం కూల్చేస్తోందని ఆరోపించారు. జూలై నుంచి ఆగస్టు 21వ తేదీ వరకూ జరిగే పార్లమెంటు సమావేశంలో తమ పార్టీ ఈ అంశాన్ని ప్రస్తావిస్తుందని చెప్పారు.దీనికి ముందు ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సైతం స్లమ్ ఏరియాలను కూల్చేస్తున్నారంటూ బీజేపీ సారథ్యంలోని ఢిల్లీ ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. పేదలకు గూడు లేకుండా చేస్తున్నారని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆరోపించారు. 50 డిగ్రీల సెల్సియస్ ఎండల్లో పేదల మురికివాడలు కూల్చేస్తుంటే జనం నిస్సహాయంగా రోడ్లపై కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు కూడా దీనిపై తాను ఒక వీడియో విడుదల చేశానని, బీజేపీ కళ్లనీ పేదల భూములపైనే ఉన్నాయని, ఏడాదిలోగా వాటిని కూల్చేస్తారని, ఓటు వేసి పొరపాటు చేయవద్దని తాను కోరినట్టు చెప్పారు. అయితే ఐదు నెలల్లోనే బుల్డోజర్లతో ఢిల్లీని ధ్వంసం చేశారని తీవ్ర విమర్శలు చేశారు.

### ఐదేళ్ల ఎంబీఏ కోర్సు

### పరీక్ష ఫీజు స్వీకరణ




**ఉస్మానియా యూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఐదేళ్ల ఎంబీఏ కోర్సు పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండు, నాలుగు, ఆరు, ఎనిమిది, పదో సెమిస్టర్ రెగ్యులర్, ఇంప్రూవ్మెంట్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్షా ఫీజును ఈనెల 24వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని ఆ ప్రకటనలో శశికాంత్ తెలిపారు. రూ. 300 అపరాధ రుసుముతో ఈనెల 29వ తేదీ వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఈ పరీక్షలను సెప్టెంబర్ నెలలో నిర్వహించనున్నట్లు చెప్పారు.

# టీడీపీ పార్లమెంటరీ పార్టీ భేటీ



**అమరావతి,జులై18:** తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన ఉండ వల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ సమావేశం మ్మొదలైంది. ఈనెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఏపీ ప్రయోజనాల కోసం అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రా నికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల పరిష్కారం వంటి అంశా లపైనా చర్చించనున్నారు. తొమ్మిది ప్రధాన అంశాలు అజెండాగా పార్లమెంటరీ పార్టీ సమా వేశం కొనసాగుతోంది.తొక్కిసలాటలు– గుంపు ల నియంత్రణలో నిర్వహణ లోపాలు, వివిధ కేంద్ర పథకాల ద్వారా రుణాల మంజూరులో జాప్యం, మహిళా ప్రజాప్రతినిధులపై సోషల్ మీడియాలో అసభ్య ప్రచారం వంటి అంశాలపైనా చర్చించనున్నారు. రాష్ట్రానికి ఏరోస్పేస్ ఇండస్ట్రీ, స్పేస్ సిటీ, పోలవరం – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు ఇబ్బందులు, హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు, రాష్ట్రానికి విదేశీ పెట్టుబడుల అంశంపై పార్లమెంటరీ పార్టీ చర్చించనుంది. అమరావతి కేంద్రంగా క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు, అమరావతి అభివృద్ధికి కేంద్రం చర్యలు, మామిడి ధర తగ్గిపోవటం వ ల్ల రైతులకు నష్టంపై వంటి అంశాలు చర్చకు రానున్నాయి. పార్లమెంటరీ పార్టీ సమావేశానికి పలువురులోక్‌సభ,రాజసభసభ్యులుహాజరయ్యారు

# రాములమ్మ అలక

## సైలెంట్ మోడ్‌లో విజయశాంతి



**హైదరాబాద్,జులై18:** తెలంగాణలో రాజకీయాలన్నీ స్థానిక సంస్థల ఎన్నికల చుట్టూ తిరుగుతున్నాయి. ఈసారి జరగబోయే ఎన్నికల్లో సత్తా చాటేందుకు కాంగ్రె స్ పార్టీ రెడీ అవుతోంది. ఇందులో భాగంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసే ందుకు త్వరలోనే ఆర్డినెన్స్ తీసుకు రాబోతోంది. ఇప్పటికే కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఊరూరా తిరుగుతూ.. కేడర్‌ను యాక్టివ్ చేస్తు న్నారు. కానీ, అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీ విజయశాంతి మాత్రం పార్టీ లీడర్లకు అందు బాటులో లేకుండా పోయారు. రాములమ్మ సినీ, పొలిటికల్ గ్లామర్ పార్టీకి, ప్రభుత్వానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్సీ పదవి అప్పగిస్తే.. ఎందరో ఆశావహులు ఉన్నా వారందరినీ పక్కన పెట్టి పిలిచి మరీ అవకాశమిస్తే ఎమ్మెల్సీ పదవి వచ్చాక విజయశాంతి ఎక్కడా కనిపించడం లేదని అధికార పార్టీ నేతలు బహిరంగంగానే చర్చించుకోవడం హాట్‌టాపిక్‌గా మారింది. కానీ, ఆమె మాత్రం ఎమ్మెల్సీ కంటే ఎక్కువగా మంత్రి పదవి కూడా ఆశించారని, అది దక్కకపోవడంతో ఎమ్మెల్సీ పదవి వచ్చినా.. పార్టీపై గుర్రుగా ఉన్నట్టుగా తెలుస్తోంది.

# జూరాల ప్రాజెక్టుకు భారీ

## వరద ప్రవాహం.. 18 గేట్లు ఎత్తివేత



**జోగులాంబ గద్వాలా:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. సాయంత్రం 6 గంటల వరకు ప్రాజెక్టులోకి ప్రవేశిస్తున్న వరద నీటి ప్రవాహం (ఇన్‌ఫ్లో) 1,15,000 క్యూసెక్కులుగా నమోదైంది. వరద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమై 18 గేట్లను ఎత్తి నీటిని విడదల చేస్తున్నారు. ప్రస్తుతం స్పిల్‌వే ద్వారా 71,604 క్యూసెక్కులు, పవర్ హౌస్ ద్వారా 30,498 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. భీమా లిఫ్ట్–ద్వారా 650 క్యూసెక్కులు, కొయిలసాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కులు, నెట్టంపాడు లిఫ్ట్ ద్వారా 750 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 1,030 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 600 క్యూసెక్కులు, పారలల్ కెనాల్ (భీమా లిఫ్ట్–ద్వారా 700 క్యూసెక్కులు నీటిని విడు దల చేస్తున్నారు. ఇతర డిమాండ్లను కలుపుకుని మొత్తం 1,06,213 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టు నుంచి విడుదల అవుతోంది.జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం318.516 మీటర్లు (9.657 టీఎంసీలు సామర్థ్యం) కాగా, ప్రస్తుతం నీటిమట్టం 317.670 మీటర్ల (1,042.224 అడుగులు) వద్ద ఉంది. ప్రాజెక్టులో మొత్తం నీటి నిల్వ 7.971 టీఎంసీలు ఉండగా, లైవ్ స్టోరేజ్ 4.264 టీఎంసీలుగా ఉంది.వరద ప్రవాహం కొనసాగు తుండటంతో అధికారులు పర్యవే క్షణను మరింత కఠినంగా నిర్వహిస్తున్నారు. ప్రా జెక్టు దిగువ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్ర మత్తంగాఉండాలనిఅధికారులుహెచ్చరించారు.

### బావ బామ్మర్దులది పనికిమాలిన ఏడుపు..

# కేటీఆర్, హరీష్‌పై జగ్గారెడ్డి ఫైర్



**హైదరాబాద్, జులై 18:** చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని.. తెలంగాణ హక్కుల కోసమే సీఎం, మంత్రులు ఢిల్లీకి వెళ్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. మీడి యాతో మాట్లాడుతూ.. కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన, రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన అని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల అంశాలపై ముఖ్యమంత్రులు కూర్చుని చర్చించడంలో తప్పేముందని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు కళ్ళు దొబ్బినయా అంటూ మండిప డ్డారు. బావ బామ్మర్దులది పనికిమాలిన ఏడుపు అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ ప్రజల పట్ల బాధ్యత లేదని విమర్శించారు. 'మీరు ఫాం హౌజ్‌లో పడుకున్నారని, మమ్మల్ని కూడా ఫాం హౌజ్‌లోనే పడుకోమంటారా?' అంటూ జగ్గారెడ్డి దుయ్యబట్టారు . కేటీఆర్‌కు అన్నీ స్ట్రోక్‌లే సెక్రటేరియట్ కట్టడానికే ఒక టర్మ్ అంత వాడుకున్నారంటూ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. కేసీఆర్ పర్మినెంట్‌గా ఫాం హౌజ్‌కే పరిమితమయ్యారంటూ వ్యాఖ్యలు చేశారు. పదేండ్లు రాజభోగాలు అనుభవించి పదవి పోయే సరికి షాక్‌లో ఉన్నారంటూ సెటైర్ విసిరారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేసీఆర్ ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్ళారా అని ప్రశ్నించారు. బట్ట కాల్చి సీఎంపై మంత్రులపై వేస్తానంటే ఎలా అంటూ ఫైర్ అయ్యారు. కేటీఆర్‌కు పదవి పోయాక పదవిలేదనే స్ట్రోక్, ఒకవైపు చెల్లెలి స్ట్రోక్, మరోవైపు బామ్మర్ది స్ట్రోక్ వచ్చిందంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని జగ్గారెడ్డి అన్నారు.హరీష్, కేటీఆర్ లపై సెటైర్స్‌రాష్ట్రం వచ్చిన తర్వాత జై తెలంగాణ అనడం ఎందుకు అని ప్రశ్నించారు. పార్టీ నుంచి తెలంగాణ పదాన్ని తీసేసిన వాళ్లు తెలంగాణ కోసం అడిగే అర్హత ఎక్కడిదని నిలదీశారు. పార్టీ పేరులో టీ ఎందుకు తీశారు? బీ ఎందుకు పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ పేరు నుంచి తెలంగాణ పదం తీసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పి ముక్కు నెలకు రాయాలన్నారు. 'హరీష్ రావు ఎక్కడ పడుకుంటే మాకెందుకు? ఎవడిని గోకితే మాకేంటి? మేం తొక్కేది ఉంటే డైరెక్ట్ తొక్కుతాం. ప్రభుత్వం అసెంబ్లీ పెడుతామంటే ప్రతిపక్షం. హరీష్ అంత యాక్టింగ్ మాకు రాదు. ఉత్తమ్ యాక్టర్ కాదు. జలశక్తి శాఖ ప్రకటనలో బనకచర్ల అంశం లేనే లేదని కాంగ్రెస్‌వర్కింగ్‌ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# హైదరాబాద్ లో కుంభవృష్టి.



**హైదరాబాద్ :** ఉదయం నుంచి ఎండతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలపై వరుణ దేవుడు కరుణించాడు.. నేటి సాయంత్రం ఒక్కసారిగా హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. ఫిల్మ్ నగర్‌మణికొండబంజారా హిల్స్ జూబ్లీహిల్స్, పంజాగుట్ట, అమీర్ పేట్, ఖైరతాబాద్, లక్డీ కాపూల్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం దెబ్బకు రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఆఫీస్?లు ముగించుకుని సాయంత్రం ఇళ్లకు వెళుతున్న ఉద్యోగులు ట్రాఫిక్?లో చిక్కుకుపోయి నానాయాతన పడ్డారు.శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ ప్రాంతాలలో కూడా వర్షం కురిసింది. కేబీఆర్ పార్క్, పరిసర ప్రాంతాల్లో వర్షం దంచికొట్టడంతో ఫుల్ ట్రాఫిక్ జాం అయింది. వాయుగుండం కారణంగా తెలంగాణకు వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. గురు, శుక్ర, శనివారం.. ఈ మూడు రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది.హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, మహబూబ్ నగర్, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, నాగర్ కర్నూ ల్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు వీచే అవకాశం ఉందని కూడా తెలిపింది. జనగాం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు మోస్తారు వర్ష సూచన చేసింది.

# ఓటేసిన పాపానికి కాంగ్రెస్

## కాటేస్తోందని బాధపడుతున్న ప్రజలు: కేటీఆర్



**ఖమ్మం:** కేసీఆర్ హయాంలో తెంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రైతులకు బోగస్ మాటలు చెప్పి మోసం చేశారన్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేశారన్నారు. రూ.4 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి వయోవృద్ధులను, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో మోసం చేశారని మండిపడ్డారు. ఖమ్మం పర్యటనలో భాగంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓటేసిన పాపానికి కాంగ్రెస్ కాటేస్తున్నదని ప్రజలు బాధపడుతున్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి. ప్రభుత్వంపై ప్రజలకు కోపం తీవ్ర స్థాయిలో ఉంది. కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలకు వివరించాలి. రేవంత్ రెడ్డి భరతం పట్టే బాధ్యత సమష్టిగా తీసుకుందాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున సహకారం ఉంటుంది. ఇప్పటికిప్పుడు ఎన్నికలువస్తే ఏం జరుగుతుందో రేవంత్, బీజేపీకి తెలుసన్నారు. కేసీఆర్ 100 సీట్లతో ఏకపక్షంగా అధికారంలోకి వస్తారని అందరికీ తెలుసని చెప్పారు. కాంగ్రెస్ లాంటి దుర్మార్గులు ఉంటారని అంబేద్కర్ ఊహించలేదన్నారు. ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి మాత్రం సున్నా. ముగ్గురు మంత్రులు ముగ్గురు మొనగాళ్లలా తిరుగుతున్నారని విమర్శించారు. ఓ మంత్రి బాంబులు.. బాంబులు అంటూ తిరుగుతున్నారని, చివరికి పొంగులేటి కాస్తా బాంబులేటిగా అయ్యారని చెప్పారు. ఎరువుల దుకాణాల వద్ద చెప్పులు, ఆధార్ కార్డులు పెడితే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాలో పార్టీకి అద్భుతమైన అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, తాటి వెంకటేశ్వర్లు, బానోత్ చంద్రవతి పాల్గొన్నారు. అనంతరం ఇటీవల మృతిచెందిన మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# ధరణి ఉన్నంత కాలం ఎర్రజెండా శాశ్వతం







**వందేళ్లైనా చిరస్థాయిగా సిద్ధాంతాలు**
**చెక్కు చెదరని సంకల్పంతో పోరాటాలు**
**క్రమశిక్షణకు మారుపేరుగా కమ్యూనిస్టులు**
**అనునిత్యం శ్రమజీవులతోనే ప్రయాణం**
**దేశ భవిష్యత్ కోసం అహర్నిశలు శ్రమిస్తాం**
**తిరుపతి 14వ నగర మహాసభలో వక్తలు**
**భవిష్యత్ ఆశాకిరణం ఎర్రజెండాయే**
**పేరుకే డబల్ ఇంజన్ అంతా డబుల్ అప్పులే**
**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**

**తిరుపతి,18జూలై(వాస్తవ ఆంధ్ర)**
దేశ భవిష్యత్ కు ఆశాకిరణం ఎర్రజెండాయే అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ స్పష్టం చేశారు. రానున్న కాలంలో వామపక్ష, ప్రజాతంత్ర శక్తులంతా ఏకమై బిజెపిని నిలువరిస్తాయని చెప్పారు. తిరుపతి నగరంలో శుక్రవారం సిపిఐ నగర 14 వ మహాసభలు ఘనంగా నిర్వహించారు. బహిరంగ సభకు ముందుగా కాటన్ మిల్లు నుండి కృష్ణారెడ్డి కాలనీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ జెండాను రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆవిష్కరించారు. అమర వీరుడు కృష్ణారెడ్డి స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ్ అధ్యక్షత వహించారు. ముందుగా ప్రజా నట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య ఆలపించిన అభ్యుదయ గేయాలు పలువురిని ఆకట్టుకున్నాయి. సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ 1925 ఏడాది నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ దేశం కోసం, దేశ ప్రజల ఔన్నత్యం కోసం, ప్రగతి కోసం, పీడిత ప్రజల ఆకాంక్షల కోసం వందేళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నట్లు గుర్తు చేశారు. అనేక త్యాగాలు, పోరాటాలు, ఆత్మబలిదానాలు చేసుకొని స్వాతంత్ర్య పోరాటంలో ఎర్రజెండా కృషిని వివరించారు. లౌకిక వాదానికి వ్యతిరేకంగా, రాజ్యాంగానికి వ్యతిరేకంగా బిజెపి మతోన్మాదపు చర్యలకు ఒడిగడుతోందని మండిపడ్డారు. కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ, పెత్తదార్ల పక్షాన మోడి ఊడిగం చేస్తూన్నారంటూ తీవ్ర స్థాయిలో విమర్శించారు. 11ఏళ్లప్పుడు బిజెపి అధికారం చేపట్టక ముందు వ్యవసాయానికి సాయం అందక రైతులు అప్పుల పాలవుతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాట్లాడి అధికారం చేపట్టి 11ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేయలేదని మండిపడ్డారు. సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు అన్నారు. ఇచ్చి ఉంటే 22 కోట్లు ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చావని నరేంద్రమోడీని సూటిగా ప్రశ్నించారు. బ్లాక్ మనీ 75 లక్షల కోట్లు విదేశీ బ్యాంకులలో దాచుకున్నారంటూ ప్రచారం చేసిన మోడీ నయాపైసానైనా వెనక్కి తీసుకురాగలిగారా అని దుయ్యబట్టారు. మతాలు, ప్రాంతాలు, కులాల ప్రాతిపదికన వారి మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల తిరుమల పర్యటనకు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ టిటిడిలో అన్యమతస్థులు ఉన్నారు బయట పంపాలి అంటూ మాట్లాడడం విడ్డూరం అన్నారు. కేంద్ర మంత్రిగా ఉండి దిగజారుడు ప్రసంగం చేయడం సిగ్గు చేటు అన్నారు. ఇక రాష్ట్రంలో ఇన్నాళ్లు దుర్మార్గమైన, అనైతికమైన విధానంలో పరిపాలన చేపట్టిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రప్పా.. రప్పా నరుకుతానని చెప్పడం దారుణమన్నారు. లేని అప్పులు తీసుకొచ్చి సంక్షేమ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని చూసిన జగన్ కు ప్రజలు గత ఎన్నికల్లో గట్టి గుణపాఠమే చెప్పారని అన్నారు. డబల్ ఇంజన్ ప్రభుత్వం అని డబుల్ అప్పులు ప్రభుత్వం గా మార్చాడని ఇప్పుడు చంద్రబాబు ఏమి చేస్తున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. రూ.1.70లక్షల కోట్లు అప్పులు చేసిన ఘనత బాబుకే దక్కుతుందని, అమరావతి నిర్మాణానికి చేయని అప్పులు లేదన్నారు. రూ.31 వేల కోట్లు అమరావతి పేరుతో అప్పులు చేసి మళ్ళీ తెస్తున్నాడని విమర్శించారు. డబుల్ ఇంజన్ అంటే అప్పులు డబుల్ అని అర్థమా అంటూ ప్రశ్నించారు. యోగా చేయడానికి రూ.300కోట్లు ఖర్చు చేయడం ఎంతవరకు సమజసం అన్నారు. యోగా లాంటి ఈవెంట్ చంద్రబాబు అయితే బాగా చేస్తాడు అని మోడీ అప్పగించి భుజం తట్టాడు కానీ, దేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాల్లో యోగా ఎందుకు చేయలేదో, అక్కడ ఇంతింత ఖర్చు ఎందుకు పెట్టించలేదో మోడీ సమాధానం చెప్పాలన్నారు. సూపర్ సిక్స్ అని ఒక్క సెంటు భూమి పేదలకు పంచలేదని, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని మహిళలకు 1500 ఇవ్వలేదు.. 70వేల కోట్లు వడ్డీలు కట్టాలి. రాష్ట్రాన్ని దివాళా తీస్తున్నాడని అసహనం వ్యక్తం చేశారు. అధికారం లోకి రాక ముందు ఇచ్చిన హామీలు చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల విషయంలో భారత కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు వెల్లడించారు. ఆగస్టు 5న మరో విద్యుత్ పోరాటానికి పిలుపునిస్తున్నట్లు చెప్పారు. ఆ రోజున 26 జిల్లాల్లోని అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ పోరాటాలతో పాటు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన పార్టీ కమ్యూనిస్టు పార్టీనే అన్నారు. బిజెపి చేసిన అరాచకాలకు వ్యతిరేకం గా పోరాటం మరింత ఉధృతం చేస్తామని చెప్పారు. నాడు కులాలకు కుంపటిగా మారిన ఎస్వీ యూనివర్సిటీలో విద్యార్థి ఉద్యమాలతో చైతన్యం తీసుకొచ్చారని గుర్తు చేశారు. తిరుపతిలో రౌడీలను తరిమి కొట్టిన ఘనత సిపిఐ కే దక్కుతుందని చెప్పారు. పేదవాడికి నీడ కల్పించింది కమ్యూనిస్టు పార్టీనే అన్నారు. తిరుపతిలో పేదల్ని సమీకరించి పెద్ద ఎత్తున భూ పోరాటం నిర్వహించి 23 కాలనీలు నిర్మించి ఇళ్ల స్థలాలు పంచడం జరిగింది అన్నారు. డబ్బుల కోసం తిరుపతిలో కార్పొరేటర్లు సంత లో పశువుల్లా పార్టీలు మారారని మండిపడ్డారు. కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉంటే ఈ లాంటి రాజకీయాలకు స్వస్తి పలకవచ్చునని సూచించారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే ప్రభుత్వ ఆస్తులకు రక్షణ ఉంటోందని వివరించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివారెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులను అదోగతి పాలు చేస్తున్న ప్రభుత్వ పెద్దలకు తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఇకనైనా ప్రభుత్వం చదువుకున్న ప్రతి పేదవాడికి, నిరుద్యోగికి ఉద్యోగం కల్పించాలని, కాని పక్షంలో నిరుద్యోగ భృతి ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ తిరుపతి నగర ఖ్యాతి, అభివృద్ధిలో, విస్తరణలో కమ్యూనిస్టుల పాత్రే కీలకమన్నారు. ఆటోనగర్, జీవకోన, బైరాగిపట్టెడ, లెనిన్ నగర్ తదితర 24 ప్రాంతాలు ఏర్పడటానికి ప్రధాన కారణం కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనని వివరించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు మాట్లాడుతూ తూటా పోట్లుకు, లాఠీ దెబ్బలకు అదరక బెదరక వందేళ్లుగా పోరాటం సాగిస్తున్న ఎర్రజెండా సేవ అజరామరం అని కొనియాడారు. ఆత్మబలిదానాలు, జైల్లలో గడపడంలోనూ, ఉరికంబాలెక్కిన ఎందరో మహానుభావుల పోరాటమే నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు, ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టులపై చంద్రబాబు సర్కార్ దృష్టి సారించకుండా కమిషన్లకు కక్కుర్తిపడి రైతులను అదోగతి పాలు చేసే కుట్ర సాగిస్తున్నారని, ఇదే తీరున కొనసాగితే వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, గుర్రప్ప, నాగరాజు బృందం ఆలపించిన ఉద్యమ గేయాలు కార్యకర్తలను విశేషంగా ఆకట్టుకుంది. కళాకారులు చారులత, ఫ్లూట్ సుబ్బు, హరి బాబు, దప్పుసూరి, నాగభూషణం, చిన్నం కాళయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ, కత్తి రవి, నదియా, నగర కార్యవర్గ సభ్యులు ఎన్ డి రవి, శివ, కే వై రాజా, రామకృష్ణ, పద్మనాభ రెడ్డి డాక్టర్ ప్రసాద్, డాక్టర్ బలరాం, చలపతి, ఉదయ్, మంజుల, రత్నమ్మ, ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- ఎంపీడీవో దామోదర్**



**మెదక్ జిల్లా,చిన్నశంకరంపేట జూలై 18,**
పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలని ఎంపీడీవో దామోదర్ అన్నారు. శుక్రవారం డే డ్రై ప్రోగ్రాం కింద అంబాజీపేట గ్రామంలో పరిసరాలను పరిశీలించారు. ఇంటిలోని నీటి కుండిని పరిశీలించి బ్లీచింగ్ పౌడర్తో శుభ్రపరచి నీరు ఉంచుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంటింటికి ఐదు చెట్లు నాటాలని సూచించారు.

## టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని కలసిన సండ్రుగుశ్రీకాంత్



**చేగుంట, జూలై 18,** ఈరోజు హైదరాబాద్ గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ "టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్" జగ్గారెడ్డిని చేగుంట మహంకాళి అమ్మవారి బోనాల జాతర సందర్భంగా యువ నాయకులు సండ్రుగు శ్రీకాంత్ ఆధ్వర్యములో జరిగే మహంకాళి అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), కాశపోయిన భాస్కర్, అంకన్న గారి సాయికుమార్, తాడెం వెంగళరావు,కోమటిరెడ్డి పద్మారెడ్డి పాల్గొనడం జరిగింది...

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు



**మెదక్ జులై 18** మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ చేతుల మీదుగా మెదక్ నియోజకవర్గ 250 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుప్రభా రావు కాంగ్రెస్ కిస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మెదక్ జిల్లా యూత్ అధ్యక్షుడు పరశురామ్ గౌడ్ పాపన్నపేట మండల అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు

# అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం



**మానకొండూరు జూలై 18**
అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ పాలన సాగిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని సుప్రీం ఫంక్షన్ హాల్లో మండలానికి సంబంధించిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించడమే కాకుండా నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పాలకులు దోచుకో,దాచుకో చందంగా వ్యవహరిస్తూ ప్రజల అవసరాలను ఏ మాత్రం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేయలేని అనేక సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లోనే చేసి చూపించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు, ఇతర ప్రయోజనాలు పొందేందుకు అవసరమైన రేషన్ కార్డులను పదేళ్ల కాలంలో ఇవ్వకుండా బీఆర్ఎస్ పాలకులు ప్రజలకు అన్యాయం చేశారన్నారు. ఎంతో ప్రాధాన్యతను గుర్తించే రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టిందని ఆయన వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని, దీని ద్వారా 11.30 లక్షల మందికి ప్రయోజనం చేకూరనున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. మానకొండూర్ మండలానికి మొదటి దఫా లో 346 కార్డులు, రెండో దఫాలో 1697 కార్డులు వెరసి మొత్తం 2043 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని, వాటిని ఇప్పుడు పంపిణీ చేస్తున్నట్టు ఎమ్మెల్యే వివరించారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంటుందని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డు అందుతుందని, కార్డు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, మానకొండూర్ తహసీల్దార్ కె. విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, కోండ్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, మానకొండూర్, అన్నారం, ఈదుల గట్టెపల్లి, ముంజంపల్లి, చెంజర్ల గ్రామాల పార్టీ అధ్యక్షులు నరేష్, బి.మహేందర్, సదయ్య, పి.కనుకయ్య, గొల్లెన కొమురయ్య, పార్టీ నాయకులు కనకం అశోక్, ఇర్ఫాన్, కొత్తకొండ శంకర్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, సుధగోని తిరుపతి, ఏగోళం శ్రీనివాస్ గౌడ్, గోపు రవీందర్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠరెడ్డి తిరుపతిరెడ్డి



**మెదక్ రూలర్ జూలై 18**
మెదక్ మండలం మంబోజిపల్లి గ్రామానికి చెందిన పెద్ది రాములు చనిపోవడం జరిగింది. మంభోజిపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఈ విషయం మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగా వెంటనే స్పందించిన ఆయన అంత్యక్రియల నిమిత్తం రూ. 5000/- గ్రామ నాయకుల ద్వారా రాములుబ్కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రాములు మృతి చెందడం పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంజిప్రభాకర్ ఎంపీటీసీ రాములు బి ఆర్ ఎస్ వి జిల్లా నాయకులు గంజి నవీన్ అంజ గౌడ్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలలకు కళాశాలలకు విద్యార్థినీ విద్యార్థులను పంపించి హాజరు శాతం పెంచి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు





**మెదక్ జిల్లా నార్సింగ్ మండలం జులై 18**
శుక్రవారం నార్సింగి మండల కేంద్రంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి జడ్పీహెచ్ఎస్ స్కూల్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలను, వల్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, ఫ్రైడే డ్రై డే కార్యక్రమ నిర్వహణ కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతుందని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులను తప్పనిసరిగా బడికి పంపించి నూరు శాతం హాజరు శాతమే లక్ష్యంగా పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు బాసటగా నిలవాలన్నారు. తల్లిదండ్రులు పండుగలని వ్యవసాయ పనులని పిల్లలను బడికి వెళ్లకుండా మాన్పించడం వల్ల హాజరు కోల్పోవడంతో పాటు పాఠాలలో వెనుకబడి విద్యలో వెనుకబాటు తనం కనపడుతుందన్నారు .ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ మార్కులే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. మెరుగైన వసతులు, నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామన్నారు. 10వ తరగతి ఫలితాల్లో మంచి పర్సంటేజీ తీసుకురావడం జరిగిందని, ఇంటర్లో డ్రాప్ అవుట్లు కారణంగా పర్సంటేజీలో వెనుకబడి ఉన్నామన్నారు. రానున్న రోజుల్లో ఉత్తమ పర్సంటేజ్ లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు శాతం పెంచడంలో తల్లిదండ్రులు, చదువులు చెప్పే గురువులు తోడ్పాటు నందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అనంతరం వల్లూరు గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను పరిశీలిస్తూ సాధ్యమైనంత తొందరగా ఇండ్లు నిర్మించుకోవాలని దశలవారీగా బిల్లులు అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులు ఎకౌంట్లో డబ్బులు జమ అవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమ అమలు తీరును స్వయంగా పరిశీలించి ప్రాంతాల్లో డ్రై డే కార్యక్రమం నిర్వహించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వాను పరిశీలించారు. వైద్య ఆరోగ్య శాఖ, అధికారులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. మురికినీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వాను గుర్తించి నిర్మూలిస్తామని, స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానికంగా జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయలేదు: నారాయణ




న్యూఢిల్లీ, జులై 18: రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. మీడియాతో మాట్లాడుతూ.. నదుల్లో రెండు రాష్ట్రాల నీటి వాటాలు తేలాకనే నీటి ప్రాజెక్టులపై ముందుకు వెళ్ళాలని సూచించారు. రాయలసీమకు నీళ్ళు అవసరం అని తెలిపారు. ఏపీ, తెలంగాణలో నీటి అంశాలను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిన తరువాత సెంటిమెంట్ ఎగిరిపోయిందని.. ఇప్పుడు సెంటిమెంట్లు లేవంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో రెచ్చగొడుతున్నారని వ్యాఖ్యలు చేశారు.రేవంత్ తెలంగాణ సీఎం అని.. ఎన్నుకోబడిన నేత అని నామినేట్ చేయబడిన వ్యక్తి కాదన్నారు. తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయలేదని.. పొట్టివాడు గట్టి వాడు అని అన్నారు. రేవంత్‌ను విమర్శిస్తూ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. నీళ్ళను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం తల్లిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడమే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి నీళ్లను అడ్డుకోవద్దన్నారు. రెండు రాష్ట్రాలు నీటి పంపిణీ ప్రాజెక్టులు సమస్యలు పరిష్కరించుకోవాలని సూచనలు చేశారు. నీటి ప్రాజెక్టుల గురించి సీపీఐ ఎప్పుడూ సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు.కాళేశ్వరం అవినీతిమయం అయిందని ఆరోపించారు. బనకచర్లపై మొదట మాట్లాడింది తానే అని చెప్పుకొచ్చారు. బనకచర్ల గురించి చంద్రబాబు అతిగా మాట్లాడారన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్లను తెర మీదికి తెచ్చారన్నారు. కాంట్రాక్టర్లు, రాష్ట్రం , కేంద్రం కలిసి ప్రాజెక్టు కడతామని చెప్పారని.. బనకచర్ల గురించి మొదట మాట్లాడాల్సింది తెలంగాణ ముఖ్యమంత్రితో అని.. అలా చేయకపోవడం వల్ల విమర్శలు వచ్చి తెలంగాణ సీఎం వ్యతిరేకించారని చెప్పుకొచ్చారు. బనకచర్ల ప్రస్తుతం ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టు కాదన్నారు. మొదట పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలన్నారు. బనకచర్ల 80 వేల కోట్ల ప్రాజెక్టు కాదని.. 2 లక్షల కోట్లు అవుతుందని తెలిపారు. వివాద రహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని నారాయణ సూచనలు చేశారు.

# సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తా



జనగామ: దేవాదుల నుంచి నీటిని విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించారు. నాలుగు రోజుల్లో దేవాదుల నీటిని విడుదల చేయాలని.. లేదంటే సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు. దేవాదుల నుంచి నీటిని విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పాలకుర్తి మండలం మాదాపురం దంతాలతండా నుంచి పాదయాత్రని ప్రారంభించారు ఎర్రబెల్లి దయాకర్‌రావు.పాదయాత్రలో రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి ఎర్రబెల్లి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ రైతుల పక్షానా పోరాడుతోందని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకి మేలు చేసిందని చెప్పుకొచ్చారు ఎర్రబెల్లి దయాకర్‌రావు.కాగా.. పాలకుర్తిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. దేవాదుల నుంచి నీటి విడుదలపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాటర్ వార్ కొనసాగుతోంది. దేవాదుల నీటిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల మధ్య రాజకీయ రగడ రాజుకుంది. దేవాదుల నీటి విడుదలపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు మధ్య దేవాదుల నీటి పంచాయతీ రగులుతోంది. దేవాదుల నీటి విడుదలపై నిన్న(గురువారం) అధికారులతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమావేశం అయ్యారు. నీటిని విడుదల చేయాలని అధికారులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశించారు. ఈ క్రమంలోనే ఎర్రబెల్లి దయాకర్‌రావు పాదయాత్ర చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# కాంగ్రెస్ శ్రేణుల్లో ఆశలు



కరీంనగర్: కాంగ్రెస్ పారీ సంస్థాగత పునర్నిర్మాణంపై దృష్టిసారించడంతో పార్టీ శ్రేణుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అధికారంలో లేకపోవడం, ఏడాదిన్నర క్రితం అధికారంలోకి వచ్చినా ఆటు సంస్థాగత పదవులు గానీ, ఇటు నామినేటెడ్ పదవులు దక్కక నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్న పార్టీ ద్వితీయ శ్రేణి నేతలు, క్రియాశీల కార్యకర్తలు, గ్రామీణస్థాయి నాయకుల్లో ఇప్పుడు ఉత్సాహం మొదలైంది. పార్టీ ఆధిష్టానవర్గం సంస్థాగత పునర్నిర్మాణంపై దృష్టిసారించడమే కాకుండా ఉమ్మడి జిల్లాల స్థాయిలో ఇన్చార్జీలను పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించడంతో వారు తమకు అప్పగించిన బాధ్యతల్లో పనిచేయడం ప్రారంభించారు.. ఉమ్మడి జిల్లా సంస్థాగత ఇన్చార్జి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని జిల్లాల్లో పర్యటన ప్రారంభించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆయన సమావేశం ఏర్పాటు చేసి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒక జిల్లా ఉపాధ్యక్షున్ని, ప్రతి బ్లాక్ నుంచి ఒక ప్రధాన కార్యదర్శిని, ప్రతి మండలం నుంచి ఒక కార్యదర్శిని తీసుకుంటామని ప్రకటించారు. క్షేత్రస్థాయి నేతలు ఆయా పదవుల క్రీడ కోసం అప్పుడే తమ ప్రయత్నాలు ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి కూడా తీవ్రమైన పోటీ నెలకొన్నది.ప్రయత్నాలు ముమ్మరం చేసిన నేతలుసంస్థాగత ఇన్చార్జి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జిల్లాలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలతో సమావేశం ఏర్పా టు చేయడంతో డీసీసీ పదవిని ఆశిస్తున్నవారు అలర్ట్ అయి అందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ప్రధానంగా పదవి కోసం ప్రస్తుతం కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పార్లమెంట్ స్థానానికి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వెలిచాల రాజేందర్రావు, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కుర్ర సత్యప్రసన్నరెడ్డి, సీనియర్ నేత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి పోటీ పడుతున్నారువీరంతా వారి వారి స్థాయిల్లో ఆటు మంత్రులతో, పార్టీలో కీలక నేతలతో కలిసి తమకు పదవి, లభించేలా చూడాని కోరుతున్నట్లు సమాచారం. కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లాలోనే ఉన్న అద్దంకి దయాకర్‌ను కలిసి తాను ఎన్ఎస్ఈయూఐ నుంచి పార్టీ ప్రస్థానం ప్రారంభించి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి వరకు వచ్చి అంకితభావంతో పనిచేస్తున్నానని, మార్కెట్ కమిటీ చైర్మన్ గా, మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా గత రెండు దశాబ్దాలుగా సేవలందించానని, తన కష్టాన్ని గుర్తించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. మరి దీనిపై అధిష్టానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# హెచ్‌సీఏ స్కామ్ ఉప్పల్ స్టేడియంలో సీఐడీ సోదాలు




హైదరాబాద్, జులై 18: హెచ్‌సీఏ స్కామ్ కేసులోసీఐడీ విచారణ కొనసాగుతోంది.ఉప్పల్ స్టేడియంలో సీఐడీ సోదాలు నిర్వహిస్తోంది. హెచ్‌సీఏ అక్రమాల కేసులో నిందితుల సీన్ రీకన్‌స్ట్రక్షన్ జరుగుతోంది. సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం ఏ1 నిందితుడు జగన్ మోహన్ రావును ఉప్పల్ స్టేడియానికి తీసుకెళ్లారు సీఐడీ అధికారులు. ఉప్పల్ స్టేడియంలోని హెచ్‌సీఏ కార్యాలయంలో అధికారులు సోదాలు చేస్తున్నారు. అనంతరం ఉప్పల్ స్టేడియం నుంచి శ్రీచక్ర క్లబ్‌కు నిందితులను తరలించనున్నారు. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావుతోపాటు ట్రెజరర్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కాంటే, శ్రీ చక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవిత, క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేంద్ర యాదవ్‌లతో సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేయనున్నారు.హెచ్‌సీఏ అక్రమాలపై నిందితులను సీఐడీ రెండో రోజు విచారిస్తోంది. విచారణలో భాగంగా సీఐడీ కార్యాలయం నుంచి నేరుగా ఉప్పల్ స్టేడియానికి నిందితులను తీసుకెళ్లారు. అక్కడే ఏ1 నిందితుడితో సీన్ కన్‌స్ట్రక్షన్ చేస్తున్నారు. హెచ్‌సీఏ కేంద్రంగా నడిచిన అక్రమాల న్నింటిపై సుదీర్ఘంగా దర్యాప్తు కొనసాగుతోంది. సీఐడీ విచారణ లో ఫోర్జరీ డాక్యుమెంట్లతో ఎన్నిక, ఐపీఎల్ టికెట్ల వివాదం, బీసీసీఐ నుంచి వచ్చిన నిధుల గోల్‌మాల్‌పైనా దర్యాప్తు జరుగుతోంది. ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేయగా.. జగన్ మోహన్ రావు కీలకమైన వ్యక్తి. హెచ్‌సీఏ స్కామ్‌లో జగన్ మోహన్ రావు పాత్ర కీలకమని సీఐడీ గుర్తించింది. దాదాపు రెండు సంవత్సరాల వ్యవధిలోనే బీసీసీఐ నుంచి రూ. 170కోట్లు నిధులు వచ్చాయి. ఈ నిధులకు సంబంధించి ఎలాంటి స్పష్టత లేకపోవడంతో అక్రమాలు జరిగాయని సీఐడీ గుర్తించింది.

# ప్రజలే తమ ఆస్తులు కాపాడుకోవాలి

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపు



హైదరాబాద్: ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే తమ ఆస్తులను పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. హైడ్రా తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ అంబర్ పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి నేడు పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి. హనుమంతరావుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై రంగనాథ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థా యిలో తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.ఏడాదిలో ఎన్నో సవాళ్లు..ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. “ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమిం చాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు.ఆ క్రమణలను నివారించడంతో పాటు.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహా యింపు ఇచ్చాం.హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారని చెప్పారు రంగనాథ్‌ఒవైసీ కళాశాలపై ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుత ఃన్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం.ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి? ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదు” అని కమిషనర్ రంగనాథ్ అన్నారు

# మాజీ ఎంపీటీసీ కుంటయ్య కుటుంబానికి కేటీఆర్ భరోసా



సిరిసిల్ల రూరల్, జూలై 18: రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ మాజీ ఎంపీటీసీ కర్మబోయిన కుంటయ్యకు కుటుంబ సభ్యులను సిరిసిల్ల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. ఇటీవల పోలీసుల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డ మాజీ ఎంపీటీసీ కుంటయ్య, కుంటయ్య కుటుంబానికి హామీ ఇచ్చినట్టుగానే తన చిన్న కుమార్తెకు ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందించారు. పెద్ద కుమార్తె వివాహ పూర్తి బాధ్యత తమదేనని కుంటయ్య భార్య, కుటుంబ సభ్యులకు భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో న్యాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ జెడ్పీచైర్మన్అరుణ,అడ్డగట్ల భాస్కర్, కుర్మా రాజయ్య, క్యారమ్ పర్శరములు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో రక్తదానం



నకిరేకల్, జూలై 18 : ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు నోముల శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మెయిన్ సెంటర్‌లో శుక్రవారం పెద్దఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా యువకులు రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జగదీశ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు గాదె శివ, నోముల శంకర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాలు వెలుగులతో నింపిన సూర్యుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు కాళేశ్వరం నీళ్లు తీసుకొచ్చిన భగీరథుడు జగదీశ్‌రెడ్డి అని కొనియాడారు.ప్రత్యేకంగా నకిరేకల్ నియోజకవర్గానికి పదేండ్లలో మున్సిపాలిటీ ఏర్పాటు, వంద పడకల ఆస్పత్రి, పట్టణంలో రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, నిమ్మకాయల మార్కెట్, జూనియర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటు, బ్రాహ్మణ వెల్లంల, అయిటిపాముల లిఫ్ట్ ప్రాజెక్టలపై చొరవ చూపుతూ నియోజకవర్గానికి సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, సోషల్ మీడియా నాయకుడు మెండె సురేశ్‌యాదవ్, బీఆర్ఎస్వీ నాయకులు వంటల చేతన్, సాయి కళ్యాణ్, జిల్లా సంపత్, మట్టిపల్లి నాగరాజు యాదవ్, ముక్కాముల శ్రీను, గజ్జి నాని యాదవ్, చింతమల్ల వెంకటేశ్, మండలం సతీశ్, గజ్జి నాగరాజు, కందికంటి నాగబాబు, శింగరి శివకుమార్, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# గురుకులాల్లో జరుగుతున్న

## ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే : ఏబీవీపీ



హనుమకొండ: రాష్ట్రంలోని గురుకులాల్లో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలుప్రభుత్వ హత్యలేనని ఏబీవీపీరాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబుఆరోపించారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుల నిర్లక్ష్యం, స్వార్థపూరిత ఆలోచనలతో తెలంగాణ ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతుంని పేర్కొన్నారు.పేద , బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టళ్లు నరకకూపాలుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల్లో విద్యకు 14 శాతం నిధులు కేటాయిస్తే తెలంగాణలో కేవలం 7 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తున్నారన్నారు. గురుకులాల్లో విద్యార్థులు ఫుడ్ పయిజన్ బారినపడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రైవేట్ యూనివర్సిటీలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఇంతవరకు వర్సిటీకి పాలకమండలి లేక, బోధన, బోధనేతర పోస్టులు లేక పరిశోధ నకు విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. రేవంత్‌రెడ్డి సర్కార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలతో గారడి మాటలు చెప్పి రైతులను రుణమాఫీ పేరుమీద మోసం చేసిందని ఆరోపించారు. సమావేశంలో హాస్టల్స్?? కన్వీనర్ వెలుతుల రాజకుమార్, వరంగల్ విభాగ్ కన్వీనర్ ఆరేపల్లి సుజిత్, జిల్లా కన్వీనర్ హరిచరణ్, శ్రీనివాస్, శివ, శ్రీశాంత్, త్రినీష్, రాజకుమార్, సిద్ధార్థ, రాకేష్ పాల్గొన్నారు.

## 27న నల్లగొండ ఎన్జీ కాలేజీ వ్యవస్థాపక దినోత్సవం

# టాపర్స్‌కు గోల్డ్ మెడల్స్ బహూకరణ



రామగిరి, జూలై 18 : నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల (ఎన్జీ) వ్యవస్థాపక దినోత్సవం, టాపర్స్‌కు గోల్డ్ మెడల్ పంపిణీ ఈ నెల 27న నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. శుక్రవారం కళాశాలలోని తన చాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కళాశాలలోని 27 యూజీ, 6 పీజీ కోర్సుల్లో 4 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో చదివి ఆయా కోర్సులో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ పంపిణీని కళాశాల పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో 2021-2025 బ్యాచ్ వరకు మొత్తం 83 మంది విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఎవరైనా దాతలు బంగారు పతకాల పంపిణీకి ముందుకు వచ్చి రూ.1.5 లక్షలు డిపాజిట్ చేస్తే దానిపై వచ్చే వడ్డీతో ప్రతి ఏడాది వారు సూచించిన పేరుతో విద్యార్థులకు గోల్డ్ మెడల్ బహూకరించనున్నట్లు చెప్పారు.ఈ నెల 27న ఉదయం 10 గంటలకు కళాశాలలో నిర్వహించే వ్యవస్థాపక దినోత్సవం, గోల్డ్ మెడల్ పంపిణీనికి ముఖ్య అతిథిగా మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, గౌరవ అతిథులుగా తెలంగాణ కళాశాల విద్యా సంయుక్త సంచాలకులు ప్రొఫెసర్ డీఎస్ ఆర్ రాజేంద్రసింగ్, ప్రొఫెసర్ పి.బాలబాస్కర్, ఎంజీయూ సీఓఈ డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి, తెలంగాణ కళాశాల విద్య విశ్రాంత ఆర్‌జేడీ ప్రొ. జి.యాదగిరి తదితరులు హాజరువుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కళాశాల సీఓఈ డాక్టర్ బి.నాగరాజు, తెలుగు విభాగం సీనియర్ అధ్యాపకులు వెల్దండ శ్రీదర్ పాల్గొన్నారు.

# పెద్దారెడ్డిని అడ్డుకున్న
## పోలీసులు.. టెన్షన్ టెన్షన్



**అనంతపురం, జులై 18:** తాడిపత్రిలో మరోసారి టెన్షన్ వాతావరణం నెలకొంది. తాడిపత్రిలో వైసీపీ 'చంద్రబాబు రీకాలింగ్' మేనిఫెస్టో కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. ఎట్టిపరిస్థితుల్లో తాడిపత్రికి వెళ్లేందుకు వీలు లేదని, తాడిపత్రిలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లే ప్రమాదం ఉన్నందున తిమ్మంపల్లి నుంచి వెళ్లేందుకు వీలులేదని పోలీసులు స్పష్టం చేశారు. పెద్దారెడ్డి మినహా మిగిలిన వైసీపీ నేతలు సమావేశానికి హాజరుకావొచ్చని పోలీసులు తెలిపారు. అలాగే కేతిరెడ్డిని పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యే స్వగ్రామం తిమ్మంపల్లిలో హైటెన్షన్ నెలకొంది. హైకోర్టు ఆదేశాలు ఉన్నా ఎందుకు అనుమతించరని పెద్దారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా తాడిపత్రికి వెళ్లి తీరతానంటూ రోడ్డుపైనే మాజీ ఎమ్మెల్యే బైఠాయించారు. పోలీసుల తీరుపై పెద్దా రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఈక్రమంలో వైఎస్సార్ సీపీ విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా తాడిపత్రిలోనూ అటు తిమ్మంపల్లిలోనూ భారీగా పోలీసు బలగాలను మోహరించారు.

# సైబర్ మోసాలు, బెట్టింగ్ యాప్‌లను అరికట్టేలా చట్టాల్లో మార్పులు: రఘురామకృష్ణంరాజు



**అమరావతి, జులై 18:** సైబర్ మోసాలు, బెట్టింగ్ యాప్‌లను అరికట్టే అంశాలపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఆధ్వర్యంలో పిటిషన్ కమిటీ (శుక్రవారం) సమావేశమైంది. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ.. సైబర్ మోసాలు, బెట్టింగ్ యాప్‌లను అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలు అవసరమన్నారు. ప్రస్తుతం ఉన్న చట్టాన్ని మరింత పదును పెట్టేలా మార్పులు, చేర్పులు అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ చట్టానికి సవరణలు చేస్తూ వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టేలా కమిటీ నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో చట్ట సవరణ తెచ్చేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. సైబర్ నేరాలను అరికట్టగలిగితే బాధితుల డబ్బును ఇతర రాష్ట్రాలకు తరలిపోకుండా అడ్డుకోవచ్చన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో బాధితులు మోసపోయి బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బెట్టింగ్ యాప్‌లు తయారు చేసేవారిపై.. వాటిని ప్రమోట్ చేసే వారిపైనా కేసులు తప్పవని హెచ్చరించారు. సైబర్ క్రైమ్‌ను అరికట్టేందుకు ఐటీ నాలెడ్జ్ ఉన్న పోలీసు యంత్రాంగం అవసరమన్నారు. బాధితులు 1930కి వెంటనే ఫిర్యాదు చేయాలని చెప్పారు. ప్రతి జిల్లాలో సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కమిటీ నిర్ణయం తీసుకుందన్నారు. సైబర్ చట్టాలకు సవరణ చేస్తాం: పల్లాసైబర్ నేరాలను అరికట్టేందుకు పటిష్టమైన చట్టం తీసుకువస్తామని టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తెలిపారు. తెలియని లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయరాదని ఆయన చెప్పారు. ఓటీపీలను తెలియని వ్యక్తులకు ఇవ్వరాదన్నారు. సైబర్ చట్టాలు సవరణ చేస్తామని పల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సభ్యులు ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, కొణతాల రామకృష్ణ, విష్ణుకుమార్ రాజు, గురజాల జగన్ హాజరయ్యారు.

# టీడీపీకి రాజీనామా.. అశోక్ గజపతిరాజు భావోద్వేగం



**విశాఖపట్నం:** గోవా గవర్నర్‌గా కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజుని భారత ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి, పోలిట్ బ్యూరో సభ్యత్వానికి అశోక్ గజపతిరాజు రాజీనామా చేశారు. అనంతరం అధికారికంగా టీడీపీ హై కమాండ్‌కి ఈ లేఖను పంపించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు భావోద్వేగానికి గురయ్యారు. ఇన్నేళ్లు టీడీపీలో ఉన్నానని, పార్టీని వీడుతున్నందుకు బాధగా ఉందన్నారు. పార్టీ, నేతలతో ఉన్న మధుర క్షణాలని ఆయన గుర్తు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీకి అశోక్ గజపతిరాజు ఎంతగానో సేవలు అందించారని నేతలు కొనియాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ప్రశంసల వర్షం కురిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని విధాలుగా తనకు న్యాయం చేశారని చెప్పుకొచ్చారు అశోక్ గజపతిరాజు. పసుపు శుభసూచకమని, పసుపుని నమ్ముకున్న వారు ఎవరైనా బాగుంటారని తెలిపారు. కాగా, సింహాచలం అప్పన్న స్వామిని కుటుంబ సమేతంగా అశోక్ గజపతిరాజు దర్శించుకున్నారు. ఆయనకు పూర్ణకుంభంతో అర్చక స్వాములు, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయం వద్ద అశోక్ గజపతిరాజును శాలువాతో మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ సత్కరించారు.

# స్థానిక సంస్థల నిధులు వారికే ప్రభుత్వం వాడుకోదు: మంత్రి ఆనం



**నెల్లూరు, జులై 18:** కేంద్రం నుంచి రావల్సిన నిధులు వస్తున్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... స్థానిక సంస్థల నిధుల ను వారికే కేటాయిస్తామని.. గత ప్రభుత్వం లాగా ఆ నిధులను కూటమి ప్రభుత్వం వాడు కోదని స్పష్టం చేశారు. సర్పంచ్‌లు జెడ్పీటీసీ, ఎంపీటీసీలు వారి ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. గతంలో సచివాల యాలు ప్రారంభించి పూర్తి చేయ కుండా వదిలి వేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను గాడిలో పెట్టడానికి చర్యలు చేపట్టిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఇంటింటికీ వెళ్లి అధికారులు పంపిణీ చేశారని.. వాలెంటరీ వ్యవస్థ లేకుండానే అమలు చేశారని చెప్పుకొచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్‌లో 28 వేల కోట్లు రూపాయలు ఇస్తామంటే, 2 వేల కోట్లు కూడా గత ప్రభుత్వం విని యోగించు కోలేదని విమర్శించారు. తల్లికి వందనం కార్యక్రమంలో నిధులను తల్లి అకౌంట్‌లో జమ చేశారని తెలిపారు. మంత్రి లోకేష్ చిత్తశుద్ధిగా అమలు చేసిన తీరును అం దరూ అభినం దిస్తూ జెడ్పీ మీటింగ్‌లో అందరం తీర్మానం చేశామన్నారు. నాడు నేడులో భాగంగా జిల్లాలో అసంపూర్తిగా పాఠశాలభవనాలనుపూర్తిచేస్తామనిమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# రుషికొండను బోడిగుండు చేశారు జగన్‌పై ఎంపీ కలిశెట్టి విసుర్లు



**అమరావతి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. రుషికొండను బోడిగుండు చేసి, రూ.500 కోట్లు వృధా చేసి భవనాలు నిర్మించుకున్నారని మండిపడ్డారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో ఉత్తరాంధ్రకు వైసీపీ ఏం చేసిందో ఆ పార్టీ నేతలు చెప్పగలరా? అని ప్రశ్నించారు. గత వైసీపీ హయాంలో ఉత్తరాంధ్రను జగన్ రెడ్డి ఉత్తుత్తి ఆంధ్రగా మార్చేశారని విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. శుక్రవారం, జులై 18) అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని ఉద్ఘాటించారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. తమ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే చంద్రబాబు నాయకత్వంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పుంజుకుందని నొక్కిచెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో బిక్కు బిక్కు మంటూ గడిపిన ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలు, నేడు కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో పరిశ్రమలు, ప్రాజెక్ట్‌లు, పథకాలు అన్ని సక్రమంగా అమలవుతున్నాయని స్పష్టం చేశారు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు. ఎన్డీఏని భారీ మెజార్టీతో గెలిపించిన ఉత్తరాంధ్ర ప్రజల కోసం సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ 70 శాతం పనులు ఇప్పటికే పూర్తయ్యాయని వెల్లడించారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి అనేక పరిశ్రమలను ఏడాదిలోనే సాధించామని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వానికి పూర్తి అయింది ఏడాది మాత్రమేనని... ఇంకా చాలా చేస్తాం, చూస్తూ ఉండాలని అన్నారు. ఉత్తరాంధ్ర నాయకుడు అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి ఇవ్వడంపై ఉత్తరాంధ్ర వాసు లుగాగర్విస్తున్నామనిఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు.

# వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్



వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సిట్ అధికారులు షాక్ ఇచ్చారు. ఆయనను అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో వారెంట్ కోరుతూ విజయవాడ కోర్టులో పిటిషన్ వేశారు. మిథున్ రెడ్డి వైసీపీ ఎంపీ కావడంతో ఆయన తలదాచుకున్న ప్రాంతాల్లో సోదాలు, అరెస్ట్ చేసేందుకు చట్ట ప్రకారం ముందుకు వెళ్తున్నారు సిట్ అధికారులు. కాగా మద్యం కుంభకోణంలో మిథున్ రెడ్డి వేసిన ముందస్తు బెయిల్ పిటీషన్ ను హైకోరు డిస్మిస్ చేసిన సంగతి తెలిసిందే. మిథున్ రెడ్డికి దెబ్బ మీద దెబ్బ. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది . ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఈరోజు మిథున్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. మిథున్ రెడ్డికి వ్యతిరేకంగా తీర్పు వెలువరించింది. ముందస్తు బెయిల్ పిటిషన్ ను కొట్టేసింది. లిక్కర్ కేసులో తన ప్రమేయం లేకపోయినా.. రాజకీయ కక్షలో భాగంగా తనను అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని మిథున్ రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణ జరిపిన జస్టిస్ జెబి పార్థివలా, జస్టిస్ మహదేవన్ ధర్మాసనం.. అరెస్ట్ చేయకుండా ఛార్జ్ షీట్ ఎలా దాఖలు చేస్తారని ప్రశ్నించింది. సరెండర్ కావడానికి వారం రోజులు గడువు ఇవ్వాలని మిథున్ రెడ్డి తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ ధర్మాసనాన్ని కోరగా.. దానికి సుప్రీం కోర్టు నిరాకరించింది. తాజాగా సిట్ అధికారులు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు వారెంట్ కోరుతూ విజయవాడ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. మిథున్ రెడ్డిని త్వరలోనే అరెస్ట్ చేస్తారంటూ చర్చ జోరందు కుంది. ప్రస్తుతం మిథున్ రెడ్డి పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది.

# 2047 నాటికి నెం 1గా తెలుగు జాతి: నిమ్మల రామానాయుడు



**విశాఖపట్నం, జులై 18:** రాష్ట్ర విభజన కంటే వైసీపీ పాలన కాలంలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడువ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ పాలన గాడిలో పెడుతున్నామన్నారు. వెంటిలేటర్ మీద ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొస్తున్నామని తెలిపారు. 2047 నాటికి తెలుగు జాతిని నెంబర్ వన్‌గా ఉంచాలని శ్రమిస్తున్నామని వెల్లడించారు. ప్రతిపక్ష హోదా లేని వ్యక్తి జగన్ అడుగడుగునా రాక్షసతత్వంతో అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్ట్ 41.5 నుంచి 45.7 మీటర్ల ఎత్తుపైన రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. పోలవరానికి విధ్వంసం తీసుకు వచ్చింది జగన్ అంటూ విరుచుకుపడ్డారు.ఆ నాటికి పోలవరం పూర్తి..2027, డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని.. 2025, డిసెంబర్ నాటికి డయాఫ్రంవాల్ పూర్తి చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. 45.72 మీటర్ల ఎత్తులో ఎలాంటి మార్పు లేదన్నారు. సెకండ్ ఫేజ్‌లో నిర్వాసితులకు పూర్తిగా క్లియర్ చేసి అప్పుడు దాన్ని 45.7 నీటిని నిల్వ చేస్తామని వెల్లడించారు. పోలవరం నిధులను కూడా మళ్లించిన వ్యక్తి జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. పోలవరం ఈ ఏడాది లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా నీటిని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. పోలవరంలో, బనకచర్లలో వృధాగా పోయిన నీటిని, రాయలసీమకి పంపించాలన్నది తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజలందరూ ఒక్కటే..గోదావరిలో సుమారు మూడు వేల టీఎంసీల నీరు సముద్రంలో కలిసిపోతుం దన్నారు. వరద సమయంలో మాత్రమే 200 టీఎంసీలు తరలిం చాలని ఆలోచన చేస్తున్నామన్నారు. రాష్ట్రాలు వేరు కావచ్చు పార్టీలు వేరు కావచ్చు కానీ తెలుగు ప్రజలందరూ ఒక్కటే అని.. ఆ నీటిని వినియోగించుకుని లబ్ధి పొందాలని చెప్తున్నామన్నారు. జగన్ పొరుగు రాష్ట్రానికి మేలు చేకూర్చే విధంగా మాట్లాడిన మాటలు విచిత్రంగా ఉన్నాయన్నారు. ఎగువ రాష్ట్రాల హక్కులు తీరిన తర్వాత వృధా జలాల సముద్రంలో కలిసిపోతున్నాయ న్నారు. బనకచర్ల ప్రాజెక్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ప్రైవేట్ వ్యక్తులను కూడా భాగస్వామి చేస్తామని చెప్పారు. ఆ ప్రాజెక్టు ద్వారా కచ్చితంగా ఆదాయం సమకూరే మార్గాలని చూస్తామని తెలిపారు. హంద్రీనీవకు జగన్ ఒక తట్టమట్టి గానీ, ఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రయత్నం చేస్తామన్నారు మంత్రి.జలమే జీవితంగా...కరువురహిత రాష్ట్రం గా తీర్చిదిద్దాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. జలమే జీవితంగా చంద్రబాబు పనిచేస్తున్నారని వెల్లడించారు. జగన్ తలకాయలకి, మామిడి కాయలకి తేడా లేకుండా తొక్కించుకుపోతున్నారంటూ మండిపడ్డారు. గతంలో పారిశ్రామికవేత్తలు వెళ్లిపోయారని.. ఇప్పుడు రావాలంటే జగన్ రాడని నమ్మకం ఇవ్వండి అని అడుగుతున్నారన్నారు. అప్పుడు ఇప్పుడు స్టీల్ ప్లాంట్‌ను కాపాడింది చంద్రబాబు అని స్పష్టం చేశారు. ఋషికొండ ప్యాలస్‌ను ఏం చేయాలో ఇప్పటికీ తమకు అర్థం కావడం లేదనా న్నరు. ఉత్తరాంధ్రకు విశాఖకు భవిష్యత్తులో ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఉత్తరాంధ్రపై జగన్ కపట ప్రేమను చూపించారంటూ మండిపడ్డారు. వంశధార, తోటపల్లి ఏడాదిలో పూర్తిచేయాలని ఆలోచన చేస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు అందరం కలిసి చేస్తామని.. పార్టీ కార్యక్రమం ఎవరికి వారే చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# మసాజ్ సెంటర్ల ముసుగులో గలీజు దందా



**విశాఖపట్నం, జులై 18:** వైజాగ్‌లో ఇటీవల కాలంలో పోలీసులు మెరుపు దాడులు చేస్తున్నారు. అయితే.. ఈ చీకటి కార్యకలాపాలు కాస్త తగినట్టు అనిపించినా.. గుట్టుగా మరికొంతమంది అనైతిక కార్యకలాపాలకు స్పా సెంటర్లను అడ్డాలుగా మార్చేస్తున్నారు. తాజాగా టాస్క్ ఫోర్స్ పోలీసులకు కీలక సమాచారం అందడంతో.. రామ్ నగర్‌లోని మినీ థాయ్ స్పా లో మెరుపు దాడులు చేశారు. స్పా మాటున సాగిపోతున్న చీకటి కార్యకలాపాల వ్యవహారం బయటపెట్టారు. అయిదుగురు యువతులను రెస్క్యూ చేసిన పోలీసులు.. నిర్వాహకుడు రమేష్, మరో నలుగురు విటులను పోలీసులు అరెస్టు చేశారు. ఢిల్లీ వెస్ట్ బెంగాల్ యూపీ నుంచి ముగ్గురు యువతులు, రాజమండ్రి విజయవాడ నుంచి మరో ఇద్దరు యువతలను తీసుకొచ్చి అసాంఘిక కార్యకలాపాలకు ప్రోత్సహిస్తున్నట్టు గుర్తించారు. మసాజ్ కోసం వచ్చేవారికి యువతులతో ఎర వేసి ట్రాప్ చేస్తున్నట్టు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. స్పా సెంటర్ సీజ్ చేసేందుకు రంగం సిద్ధం చేశారు.వాస్తవానికి మసాజ్ సెంటర్లు, స్పాలు నిబంధన ప్రకారం నిర్వహించాల్సి ఉంటుంది. శారీరక మానసిక ఒత్తిళ్ళ నుంచి ఉపశమనం పొందేందుకు శాస్త్రీయమైన పద్ధతిలో కార్యకలాపాలు జరగాలి. కానీ.. కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేకంగా మెట్రో సిటీస్‌లో ఆయా కేంద్రాలకు అర్థమే మారిపోతుంది. మసాజ్ సెంటర్లు అనగానే.. మానసిక శారీరక ప్రశాంతత మాట పక్కనపడితే.. చీకటి కార్యకలాపాలు జరిగే డెన్ లుగా పేరుగాంచాయి. ఎందుకంటే.. చాలా సందర్భాల్లో తనిఖీల్లో బయటపడిన వ్యవహారాలు అలాంటివి మరి. మెట్రో నగరాల్లో అయితే.. మసాజ్ సెంటర్లు, ముసుగులో.. విచ్చలవిడిగా అనైతిక వ్యవహారాలు జరుగుతాయి. విశాఖలోనూ పోలీసులు ఇటీవల నిర్వహించిన ఆకస్మిక తనిఖీలో చీకటి యవ్వరాలు బయటపడుతూనే ఉన్నాయి. దీంతో నిర్వాహకులను అరెస్ట్ చేసి.. మహిళలు యువతులను రెస్క్యూ చేశారు. నిబంధనలను పాటించని వారికి వార్నింగ్ ఇస్తూ నోటీసులు కూడా జారీ చేశారు. అయినా తీరు మారడం లేదు.

# జగన్‌పై మంత్రి కొలుసు పార్థసారధి తీవ్ర విమర్శలు



**విశాఖపట్నం, జులై 18:** తమిళనాడులో పార్టీలు రాజకీయంగా విభేదించినా.. రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పని చేస్తాయని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఇక్కడ మాత్రం స్వార్థ పూరిత ప్రతిపక్షంఉండటం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం, పోలవరం, నీటిపారుదల ప్రాజెక్టుల అంశంలో తప్పిదాలపై ప్రజల దృష్టి మరల్చడానికి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని విమర్శించారు.ఏపీలోని కూటమి ప్రభుత్వం మీద విమర్శలు చేస్తూ.. అబద్దాలే పునాదిగా చేసుకొని పబ్బం గడుపుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మంత్రి పార్థసారథి అన్నారు. కేవలం రాజకీయలబ్ధి కోసమే ఇదంతా చేస్తున్నారని ఆయన విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 70 శాతం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసినా.. గత జగన్ సర్కారు ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు.జగన్.. ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడు..మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. శుక్రవారం, జులై 18) అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని ఉద్ఘాటించారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు.. అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి.. ఆ ప్రయోజనాలు రైతన్నలు పొందేలా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. వైఎస్ జగన్ బాధ్యత గల రాజకీయ నాయకుడిగా పనిచేయాలని ఆయన హితవు పలికారు.రప్పా.. రప్పా నరికేస్తా. పొడి చేస్తాం అంటున్నారు.. పోలీసులు సక్రమంగా పనిచేయకూడదని, విద్వేష పూరిత ప్రసంగాలు చేస్తున్నారు, పోలీసులుపై కించపరిచేలా మాట్లాడుతున్నారని మంత్రి విమర్శించారు. జగన్.. మీడియాను టిష్యూ పేపర్తో పోల్చారంటే.అరెస్ట్ చేయకుండా ఛార్జ్ షీట్ ఎలా దాఖలు చేస్తారని ప్రశ్నించింది. సరెండర్ కావడానికి వారం రోజులు గడువు ఇవ్వాలని మిథున్ రెడ్డి తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ ధర్మాసనాన్ని కోరగా.. దానికి సుప్రీం కోర్టు నిరాకరించింది. తాజాగా సిట్ అధికారులు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు వారెంట్ కోరుతూ విజయవాడ కోర్టులో . మీడియాపై ఆయనకి ఎలాంటి గౌరవం ఉందో చూడండని మంత్రి అన్నారు. జగన్ కి ఏ వ్యవస్థ మీద గౌరవం లేదు.. అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి.. ఆ ప్రయోజనాలు రైతన్నలు పొందేలా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. వైఎస్ జగన్ బాధ్యత గల రాజకీయ నాయకుడిగా పనిచేయాలని ఆయన హితవు పలికారు. రప్పా.. రప్పా నరికేస్తా. పొడి చేస్తాం అంటున్నారు..ఈ రాష్ట్రానికి నిధులు, పెట్టుబ దుదారులు ఎవరూ రాకూడదని ఇలా చేస్తున్నా రని మంత్రి చెప్పారు. ఈ విద్వేషాల్ని ప్రజలు గమనిస్తున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చాక విశాఖలో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి చెప్పుకొచ్చారు.

# జడ్జిల కమిటీ నివేదికను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకు జస్టిస్ యశ్వంత్ వర్మ



**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని తన ఇంట్లో భారీగా నోట్ల కట్టలను గుర్తించిన కేసులో .. అలహాబాద్ హైకోర్టు జస్టిస్ యశ్వంత్ వర్మ ఇవాళ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇన్‌హౌజ్ కమిటీ ఇచ్చిన నివేదికను ఆయన సవాల్ చేశారు. ఢిల్లీ హైకోర్టు జడ్జిగా పనిచేస్తున్న సమయంలో మార్చి 14వ తేదీన అతని ఇంటిలో భారీగా నోట్ల కట్టలు బయటపడిన వచ్చిన విషయం తెలిసిందే. పంజాబ్, హర్యా హైకోర్టు చీఫ్ జస్టిస్ శీల్ నాగు, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ జీఎస్ సంధవాలియా, కర్నాటక హైకోర్టు జస్టిస్ అను శివరామన్‌తో కూడిన కమిటీ ఓ నివేదికను మే 4వ తేదీన రిలీజ్ చేసింది.జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి స్టోర్‌రూమ్‌లో క్యాష్ ఉన్నట్లు ఆ కమిటీ పేర్కొన్నది. ఆ రిపోర్టు ఆధారంగా వర్మను తొలగించాలని అప్పటి సీజేఐ సంజీవ్ ఖన్నా మే 8వ తేదీన రాష్ట్రపతి, ప్రధానిని కోరారు. తనను తొలగించాలని జస్టిస్ ఖన్నా చేసిన ప్రతిపాదన రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ వర్మ తన పిటీషన్‌లో తెలిపారు. జడ్జీలపై జరిగిన ఇన్‌హౌజ్ దర్యాప్తు తీరును జస్టిస్ వర్మ ప్రశ్నించారు. సమాంతర రాజ్యాంగ వ్యవస్థను క్రియేట్ చేసి విచారణ సాగించినట్లు జస్టిస్ వర్మ ఆరోపించారు. 1968 జడ్జీల రక్షణ చట్టం ప్రకారం ఇన్‌హౌజ్ దర్యాప్తు జరగలేదని ఆయన పేర్కొన్నారు.అధికారిక ఫిర్యాదు లేకుండానే విచారణ చేపట్టడం అక్రమమని ఆయన అన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండానే తనపై ఆరోపణలు చేసినట్లు చెప్పారు. జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో మార్చి 14వ తేదీ రాత్రి 11.35 నిమిషాలకు అగ్నిప్రమాదం జరిగింది. అప్పుడు ఆయన ఢిల్లీ హైకోర్టు జడ్జీగా ఉన్నారు. ఆయన స్టోర్‌రూమ్‌లో జరిగిన అగ్నిప్రమాదాన్ని ఆర్పేందుకు ఫైరింజన్లు అక్కడకు చేరుకున్నాయి. 15 నిమిషాల్లోనే ఆ మంటల్ని ఆర్పేశారు. అయితే ఆ స్టోర్‌రూమ్ నుంచి గుర్తు తెలియని నగదును రికవరీ చేశారు.మంటల్లో కాలిపోతున్న నోట్ల కట్టలకు చెందిన ఓ వీడియో కూడా బయటకు వచ్చింది. దీంతో జస్టిస్ యశ్వంత్ వర్మ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి . ఆరోపణల నేపథ్యంలో జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు.

## ఢిల్లీలో 20 స్కూళ్లకు బాంబు బెదిరింపులు కొనసాగుతున్న తనిఖీలు




**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో ఇవాళ 20 స్కూళ్ల కు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. బాంబు నిర్వీర్య బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. అనేక స్కూళ్ల వద్ద స్వాడ్స్ ఉన్నాయి. బాంబు బెదిరింపు మెయిల్ వచ్చిన స్కూళ్లలో సివిల్ లైన్స్‌లోని సెయింట్ గ్జావియర్స్ , పశ్చిమ్ విహార్‌లోని రిచ్‌మండ్ గ్లోబల్ స్కూల్, రోహిణిలోని అభినవ్ పబ్లిక్ స్కూల్, ద సావిరిన్ స్కూల్ ఉన్నాయి. ఇతర స్కూళ్ల గురించి ఇంకా డిటేల్స్ అందాల్సి ఉన్నది.బుధవారం కూడా సుమారు ఏడు స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. ఢిల్లీలో బెదిరింపు మెయిళ్లు రావడం వారంలోనే ఇది మూడోసారి. మంగళవారం ఉదయం నార్త్ క్యాంపస్‌లో ఉన్న సెయింట్ స్టీఫెన్స్ కాలేజీ, ద్వారకలోని సెయింట్ థామస్ స్కూల్‌కు బెదిరింపులు వచ్చాయి.నార్త్ డీసీపీ రాజా బంతియా మాట్లాడుతూ.. సెయింట్ స్టీఫెన్స్ కాలేజీకి ఇవాళ ఉదయం 7.15 నిమిషాలకు ఈమెయిల్ వచ్చినట్లు పేర్కొన్నారు. స్కూల్ క్యాంపస్‌లో నాలుగు ఐఈడీలు, రెండు ప్యాకెట్ల ఆర్డీఎక్స్ అమర్చినట్లు బెదిరించారు. మధ్యాహ్నం రెండు గంటల లోపు అవి పేలనున్నట్లు మెయిల్ లో పేర్కొన్నారు. సోమవారం మూడు స్కూళ్లకు వచ్చిన బాంబు బెదిరింపులు ఉత్తవే అని తెలిసింది.ఆప్ పార్టీ నేత, మాజీ సీఎం అతిశి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం విఫలమైనట్లు ఆరోపించింది. 20 స్కూళ్లకు బెదిరింపులు వచచాయని, దీని వల్ల పిల్లలు, పేరెంట్స్, టీచర్లు ఎంత ఇబ్బంది పడుతున్నారని వాళ్లకు అర్థంకావడం లేదని, ఢిల్లీ పాలన మొత్తాన్ని బీజేపీ కంట్రోల్ చేస్తున్నదని, కానీ ఎందుకు పిల్లలకు రక్షణ ఇవ్వలేకపోతున్నట్లు ఆమె ఆరోపించారు.

## లిక్కర్ స్కామ్ మాజీ సీఎం ఇంట్లో ఈడీ సోదాలు




**రాయ్‌పూర్:** చత్తీస్‌ఘడ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ భగల్ ఇంట్లో ఇవాళ ఈడీ అధికారులు తనిఖీలు నిర్వమించారు. భూపేశ్ భగల్ కుమారుడు చైతన్య భగల్‌తో లింకున్న లిక్కర్ స్కామ్‌లో ఆ సోదాలు జరిగాయి. లిక్కర్ స్కామ్ ద్వారా వచ్చిన సొమ్మును చైతన్య భగేల్ మనీ ల్యాండరింగ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో దుర్గ్ జిల్లాలోని బిలాయి పట్టణంలో ఉన్న భగేల్ ఇంటికి ఈడీ అధికారులు వెళ్లారు. భూపేశ్, చైతన్య భగల్ ఇద్దరూ ఒకే చోట ఉంటున్నారు. అయితే లిక్కర్ స్కామ్‌తో లింకున్న చైతన్య భగల్ కోసం మాత్రమే ఆ ఇంటికి వెళ్లినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇవాళ ఉదయం భారీ స్థాయిలో మాజీ సీఎం ఇంటి ముందు పోలీసులు ఉన్నారు. మార్చి 10వ తేదీన కూడా చైతన్య భగల్ ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు.ఈడీ తనిఖీలను వ్యతిరేకిస్తూ భూపేశ్ భగల్ తన ట్విట్టర్‌లో ఇవాళ ఓ పోస్టు పెట్టారు. ఇవాళ అసెంబ్లీ సమావేశాలకు చివరి రోజు అని, రాయ్‌ఘడ్ జిల్లాలోని తామ్నార్ తహిసిల్‌లో అదానీ గ్రూపు బొగ్గు గని కోసం చెట్లను నరికివేస్తున్నారని, ఆ అంశాన్ని ప్రస్తావిస్తామన్న నెపంతో ఈడీని తన ఇంటికి పంపినట్లు తన ట్వీట్‌లో భూపేశ్ ఆరోపించారు. లిక్కర్ స్కామ్ వల్ల రాష్ట్ర ఆదాయానికి భారీగా గండి పడిందని, లిక్కర్ సిండికేట్ నడిపిన వారికి సుమారు 2100 కోట్ల లాభం ముట్టినట్లు ఆరోపలు ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఈడీ పలువుర్ని అరెస్టు చేసింది. అరెస్టు అయిన వారిలో మాజీ మంత్రి కవాసి లక్మాతో పాటు కొందరు నేతలు, ప్రభుత్వ అధికారులు ఉన్నారు. 2019 నుంచి 2022 మధ్య మద్యం కుంభకోణం జరిగినట్లు ఈడీ ఆరోపిస్తున్నది. ఆ సమయంలో భగేల్ ప్రభుత్వం ఉన్నది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సుమారు 205 ఆస్తులను ఈడీ అటాక్ చేసింది.

## సుప్రీంకోర్టులో నిమిష ప్రియ కేసు విచారణ



**కేరళ :** యెమెన్ దేశంలో కేరళ నర్స్ నిమిషా ప్రియకు ఉరిశిక్ష అమలు వాయిదా పడింది. ఈ మేరకు కోర్టుకు తెలిపారు పిటిషనర్ నిమిష తల్లి తరపు న్యాయవాది. శుక్రవారం సుప్రీంకోర్టులో కేరళ నర్సు నిమిష ప్రియ కేసు విచారణ చేపట్టింది. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారణ సందర్భంగా న్యాయవాది ఉరిశిక్ష అమలు వాయిదా పడినట్లు వెల్లడించారు. బ్లడ్ మనీ గురించి చర్చించేందుకు యెమెన్ వెళ్లాల్సి ఉందని, అక్కడ ఒక మత గురువు ఈ వ్యవహారంలో భాగమయ్యారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి అభ్యర్థన ఇచ్చేందుకు నిమిష తల్లిదండ్రులకు అనుమతి ఇచ్చింది కోర్టు. ఆ అభ్యర్థనపై మెరిట్స్ ప్రకారం కేంద్రం నిర్ణయం తీసుకోవాలని సూచించింది. తదుపరి విచారణ ఆగస్ట్ 14కు వాయిదా వేసింది.అయినే మృతుడి కుటుంబానికి బ్లడ్ మనీ చెల్లిస్తామన్న నిమిష కుటుంబం ఆఫర్‌ను బాధిత కుటుంబ సభ్యులు తిరస్కరించారు. డబ్బుతో రక్తాన్ని కొనలేరని అంటోంది బాధితుడు తలాల్ కుటుంబం. నిమిష ఉరిశిక్ష వాయిదా పడిందని, రద్దు కాలేదని వాళ్లు స్పష్టం చేశారు. వాస్తవానికి గురువారం ఆమెకు ఉరిశిక్ష అమలుకావాల్సి ఉంది. అయితే కేరళ మతపెద్ద అబూ బాకర్ జోక్యంతో ఉరి వాయిదా పడింది. యెమెన్‌లో హూతీ ప్రభుత్వంతో చర్చలు కొనసాగుతున్నాయని అబూ బాకర్ ప్రకటించారు. నిమిషా ప్రియను కాపాడేందుకు బాధితుడి కుటుంబానికి 8 కోట్ల 60 లక్షల రూపాయలు బ్లడ్ మనీగా ప్రియ కుటుంబం అందించేందుకు సిద్ధమయ్యింది. కాని వాళ్లు అందుకు ఒప్పుకోవడం లేదు.మృతుడు తలాల్ అదిబ్ మెహది కుటుంబం మాత్రం ఆమెకు శిక్ష పడాల్సిందేనని పట్టుబడుతోంది. నేరానికి క్షమాపణ ఉండదని మృతుడు సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహది స్పష్టంచేశారు. ఆమెకు శిక్ష పడాల్సిందేనని, బ్లడ్‌మనీకి అంగీకరించబోమని వెల్లడించారు. డబ్బుతో మనిషి ప్రాణానికి వెలకట్టలేమని అన్నారు. న్యాయం దక్కాల్సిందే అన్నారు. . అలాగే దోషిని బాధితురాలిగా చిత్రీకరించే ప్రయత్నం చేయొద్దని వ్యాఖ్యానించారు.నిమిష మరణశిక్ష వాయిదా పడిన విషయాన్ని భారత విదేశీ వ్యవహారాల శాఖ వెల్లడించింది. యెమెన్ జైలు అధికారులతోపాటు ప్రాసిక్యూషన్ కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. బాధితుడి కుటుంబంతో నిమిష కుటుంబం ఒప్పందం చేసుకోవచ్చన్నారు. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల దాదాపు రూ.8.6కోట్ల క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. ఇందుకు వారు అంగీకరిస్తే.. నిమిష ప్రియకు మరణ శిక్ష తప్పే అవకాశం ఉంది.అయితే బ్లడ్‌మనీని తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబాకర్ ముస్లియార్ సంప్రదింపులు జరుపుతున్నారు. ఆ చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇస్తాయోనన్న ఉత్కంఠ నెలకొంది.

## పదేళ్లుగా రాబర్ట్ వద్రాను వెంటాడుతున్నారు: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ:** తన బావ రాబర్ట్ వద్రాను కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా వేధిస్తున్నదని రాహుల్ గాంధీ ఆరోపించారు. హర్యానాలోని శికోపూర్‌లో జరిగిన భూ లావాదేవీల కేసులో రాబర్ట్ వద్రాపై గురువారం ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఎటువంటి దర్యాప్తునైనా ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తన సోదరి ప్రియాంకా గాంధీతో పాటు ఆమె కుటుంబం ఆ విచారణను ఎదుర్కొంటుందన్నారు. పదేళ్లుగా రాబర్ట్ వద్రాను వెంటాడుతున్నారని, దానిలో భాగంగానే తాజాగా ఛార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు రాహుల్ గాంధీ తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. రాజకీయ కక్షతో కూడిన వేధింపులు జరుగుతున్నాయని, ఈ సమయంలో తాను రాబర్ట్, ప్రియాంకా, వారి పిల్లలకు అండగా నిలుస్తున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. సత్యం ఎప్పటికీ వర్ధిల్లుతుందని కాంగ్రెస్ నేత పేర్కొన్నారు.గాంధీ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే మోదీ సర్కారు తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత , రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ తెలిపారు. వద్రాకు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవని, వందలాది గంటల ప్రశ్నించినా ఫలితం లేదని, కానీ ప్రభుత్వం మాత్రం మళ్లీ మళ్లీ అదే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలకే ఇండియా కూటమి పొత్తులు పరిమితం. పార్లమెంటుకు సంబంధించి ప్రభుత్వం తప్పుడు విధానాలను మేము ఎప్పుడూ ఎండగడుతూనే ఉన్నాం.దీనికి ముందు ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సైతం స్లమ్ ఏరియాలను కూల్చేస్తున్నారంటూ బీజేపీ సారథ్యంలోని ఢిల్లీ ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. పేదలకు గూడు లేకుండా చేస్తున్నారని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆరోపించారు. బీహార్, యూపీ, పూర్వాంచల్‌లో ఇళ్లు, దుకాణాలను బుల్డోజర్లతో కూల్చేస్తున్నారు. ప్రస్తుతం మేము ఇదే అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తనున్నాం' అని సంజయ్ సింగ్ చెప్పారు.రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న ఆరోపణలను ధైర్యంగా ఎదుర్కోనున్నట్లు ఆయన చెప్పారు. ఏదో ఒక రోజు నిజం బయటకు వస్తుందని ఆయన అన్నారు. శికోపూర్‌లో ఉన్న 3 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం వద్రాకు 7 కోట్లకు అమ్మింది. కానీ ఆ తర్వాత స్వల్ప వ్యవధిలోనే వద్రా కంపెనీ అదే భూమిని 58 కోట్లకు అమ్ముకున్నది. భూ లావాదేవీల్లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.

## ఆ డీల్ తర్వాత తగ్గనున్న స్కాచ్ విస్కీ ధరలు



**న్యూఢిల్లీ:** విదేశాల నుంచి వచ్చే స్కాచ్ విస్కీ ధరలు తగ్గనున్నాయి. త్వరలో భారత్, బ్రిటన్ మధ్య ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్(ఎఫ్‌టీఏ) జరగనున్నది. ఆ ఒప్పందం తర్వాత విస్కీ ధరలు తగ్గే ఛాన్సు ఉన్నది. స్కాచ్ విస్కీపై ఉన్న సుంకాన్ని తగ్గించనున్నారు. తక్షణమే 150 శాతం నుంచి 75 శాతానికి సుంకాన్ని తగ్గించనున్నారు. ఆ తర్వాత రాబోయే పదేళ్లలో ఆ సుంకం మరో 40 శాతం తగ్గుతుందని తెలుస్తోంది. ఈనెలలో లండన్‌లో జరగనున్న భేటీలో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ జరనున్నది. ట్రేడ్ ఒప్పందం విప్లవాత్మక మార్పు తెస్తుందని స్కాచ్ విస్కీ అసోసియేషన్ పేర్కొన్నది. దీని ద్వారా రానున్న అయిదేళ్లలో 11 వేల కోట్ల వ్యాపారం జరిగే ఛాన్సు ఉన్నది. బ్రిటన్, భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం.. స్కాచ్ విస్కీ ఎగుమతుల్లో అతిపెద్ద మార్కెట్‌గా మారనున్నట్లు స్కాచ్ విస్కీ అసోసియేషన్ సీఈవో మార్క్ కెంట్ తెలిపారు.

## 2012లో స్ట్రాటోస్పియర్ నుంచి దూకాడు ఇప్పుడు పారాగ్లైడింగ్ చేస్తూ స్కైడైవర్ మృతి




**లండన్:** ప్రఖ్యాత డేర్‌డెవిల్ స్టంట్ క్రియేటర్, ఆస్ట్రియ స్కైడైవర్ ఫెలిక్స్ బామ్‌గార్ట్నర్‌అనూహ్య రీతిలో ప్రాణాలు కోల్పోయాడు. 56 ఏళ్ల ఉన్న అతను పారాగ్లైడింగ్ చేస్తూ ప్రమాదానికి గురయ్యాడు. 2012లో స్ట్రాటోస్పియర్ నుంచి దూకిన అతను ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. అయితే తాజాగా ఇటలీ తీరంలో పారాగ్లైడింగ్ చేస్తూ చనిపోయినట్లు తెలుస్తోంది. ఏ కారణం చేత అతను ప్రాణాలు కోల్పోయాడో ఇంకా స్పష్టంగా తెలియదు. అడ్రియాటిక్ కోస్టు తీరంలో అతను ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. కంట్రోల్ కోల్పోవడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. పోర్టో సాంట్ ఎల్పిడోలో ఉన్న ఓ హాలీడే రెసిడెన్స్‌లో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లో అతను కూలి పడినట్లు తెలుస్తోంది. ఆ ప్రమాదంలో ఓ మహిళకు గాయం కూడా అయ్యింది.స్కైడైవర్ ఫెలిక్స్ బామ్ గార్ట్నర్ జంపింగ్‌లో స్పెషలిస్టు. ఓ క్యాప్సూల్ నుంచి 2012లో అతను స్ట్రాటోస్పియర్ నుంచి కిందకు దూకాడు. భూమికి సుమారు 39 కిలోమీటర్ల ఎత్తు నుంచి అతను డైవ్ చేశాడు. ఆ స్టంట్‌తో అతను వరల్డ్ రికార్డు క్రియేట్ చేశాడు

## భూమికి ఉద్యోగం కేసు లాలూకు చుక్కెదురు



**న్యూఢిల్లీ:** భూములకు ఉద్యోగాల కుంభకోణంలో బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్‌కు చుక్కెదురైంది. ఈ కేసులో ట్రయల్ కోర్టు విచారణను నిలిపివేసేలా ఢిల్లీ హైకోర్టుకు ఆదేశాలివ్వాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో ఈ కేసు విచారణ యథాతథంగా కొనసాగనుంది.ఇండియన్ రైల్వేస్ వెస్ట్ సెంట్రల్ జోన్ జబల్‌పూర్‌లో గ్రూప్-డి నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన కేసు ఇది. 2004-2009 మధ్య లాలూ ప్రసాద్ రైల్వేశాఖ మంత్రిగా ఉన్నారు. ఉద్యోగాలకు ప్రతిగా అభ్యర్థులు లాలూ కుటుంబసభ్యులు, సన్నిహితులకు భూములు బదలాయించారని ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీల ఆరోపణగా ఉంది.ఈ క్రమంలో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాల్సిందిగా లాలూ ప్రసాద్ అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. అయితే అత్యున్నత న్యాయస్థానం ఇందుకు నిరాకరించింది. విచారణను త్వరతగతిన పూర్తి చేయాల్సిందిగా ఢిల్లీ హైకోర్టును న్యాయమూర్తులు ఎంఎం సుంద్రేష్, ఎన్.కోటీశ్వర్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. హైకోర్టు ముందు జరుగుతున్న విచారణలో జోక్యం చేసుకోలేమని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. ప్రస్తుతానికి విచారణ కోర్టుకు లాలూ ప్రసాద్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. దీనికి ముందు, ఈ కేసులో ప్రత్యేక కోర్టు ముందున్న విచారణపై స్టే మే 29న ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఆగస్టు 12కు వాయిదా వేసింది.

## : గోల్డెన్ టెంపుల్ పేల్చివేస్తామని బెదిరింపు మెయిల్స్.. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అరెస్టు



**అమృత్‌సర్:** పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఉన్న స్వర్ణ దేవాలయాన్ని పేల్చివేస్తామంటూ వస్తున్న బెదిరింపులకు చెందిన కేసులో పోలీసులు ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అరెస్టు చేశారు. బెదిరింపు ఈమెయిల్స్ చేసిన అనుమానితుడిని శుభం దూబేగా గుర్తించారు. అతని స్వస్థలం ఫరిదాబాద్. పోలీసు కమీషనర్ గురుప్రీత్ సింగ్ బుల్లార్ దీనిపై ప్రకటన చేశారు. ప్రశ్నించే నిమిత్తం అతన్ని కస్టడీలోకి తీసుకున్నట్లు కమీ షన్ వెల్లడించారు.దూబేకు చెందిన ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. జూలై 14వ తేదీ నుంచి శిరోమని గురుద్వారా ప్రబంధక్ కమిటీకి ఆరు సార్లు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. గోల్డెన్ టెంపుల్‌ను పేల్చివేస్తామని బెదిరించారు. ఈ నేపథ్యంలో పోలీసులు భద్రతను పెంచారు. ఈ కేసు విచారణ కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా భాగస్వామ్యమైనట్లు బుల్లార్ తెలిపారు. కొన్ని సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అనుమానితుడికి లింకు ఉన్నట్లు తెలుస్తోంది.

## లిక్కర్ స్కాంలో చైతన్య భగేల్ అరెస్టు

**దుర్గ్:** లిక్కర్ స్కామ్ కేసులో చత్తీస్‌ఘడ్ మాజీ సీఎం భూపేశ్ భగేల్ కుమారుడు చైతన్య భగేల్(ను ఇవాళ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేశారు. సుమారు 2100 కోట్ల లిక్కర్ స్కామ్‌తో లింకున్న మనీల్యాండరింగ్ కేసులో అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇవాళ ఉదయం దుర్గ్ జిల్లాలోని బిలాయి పట్టణంలో ఉన్న నివాసంలో ఈడీ తనిఖీలు చేపట్టింది. రెయిడ్స్ ముగిసిన తర్వాత అతన్ని అరెస్టు చేశారు.చైతన్య భగేల్‌పై ఈడీ విచారణ చేపట్టడం ఈ ఏడాది ఇది రెండోసారి. లిక్కర్ స్కామ్‌లో తమకు కొత్త ఆధారాలు దొరికినట్లు ఈడీ చెబుతోంది. అసెంబ్లీ సమావేశాలకు చివరి రోజు కావడంతో రాజకీయ కక్షతో ఈడీ సోదాలు చేపడుతున్నారని మాజీ సీఎం భూపేశ్ భగేల్ ఆరోపించారు.

# కరణ్ స్థానంలో సుదర్శన్



**బెకెన్‌హామ్:** ప్రతిష్టాత్మక అండర్సన్-టెండూల్కర్ టెస్టు సిరీస్‌లో భారత్, ఇంగ్లండ్ మధ్య రసవత్తర పోరు జరుగుతున్నది. ముగిసిన మూడు టెస్టుల్లో ఇంగ్లండ్ 2-1 ఆధిక్యంలో కొనసాగుతున్నది. మిగిలిన రెండు టెస్టుల్లో ఎలాగైనా గెలిచి సిరీస్ దక్కించుకోవాలన్న పట్టుదలతో టీమ్ఇండియా ఉన్నది. ఈనెల 23 నుంచి ఓల్డ్‌ట్రాఫోర్డ్ వేదికగా మొదలయ్యే నాలుగో టెస్టు కోసం ఇప్పటి నుంచే చర్చ మొదలైంది. మాంచెస్టర్‌లో మొదలయ్యే నాల్గో టెస్టులో తుది కూర్పుపై విశ్లేషణలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఎనిమిదేండ్ల తర్వాత తిరిగి జాతీయ జట్టులోకి వచ్చిన సీనియర్ బ్యాటర్ కరణ్‌నాయర్‌పై అందరి దృష్టి నెలకొన్నది. వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ రాణిస్తాడనుకున్న నాయర్ వరుసగా విఫలమవుతున్నాడు. ఈ నేపథ్యంలో నాయర్‌ను తప్పిస్తూ యువ క్రికెటర్ సాయి సుదర్శన్‌ను తీసుకోవాలన్న డిమాండ్ అందరి నుంచీ వినిపిస్తున్నది. దీనికి మాజీ క్రికెటర్ల వ్యాఖ్యలు కూడా మరింత బలం చేకూరుస్తున్నాయి. నాయర్ స్థానంలో సుదర్శన్ మినహా నాల్గో టెస్టుకు పెద్దగా మార్పులేమి ఆశించడం లేదు. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఆడేది దాదాపు ఖరారు కాగా నితీశ్‌కుమార్, వాషింగ్టన్ సుందర్‌ను తిరిగి కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి.నాయర్ అన్‌లక్కీ! మూడేండ్ల క్రితం డిసెంబర్ 2022లో కరణ్ చేసిన 'డియర్ క్రికెట్.. గివ్ మీ వన్ మోర్ చాన్స్' అంటూ సోషల్‌మీడియాలో చేసిన పోస్ట్ క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అంతకు ముందు ఆరేండ్ల కింద డిసెంబర్ 2016లో ఇదే ఇంగ్లండ్‌పై ట్రిపుల్ సెంచరీ(303)తో కరణ్ నాయర్ కొత్త చరిత్ర లిఖించాడు. ఇంగ్లిష్ బౌలర్లను చీల్చిచెండాడుతూ పరుగుల వరద పారించాడు. గాయపడ్డ రహానే స్థానంలో జట్టులో చోటు దక్కించుకుని ట్రిపుల్ సెంచరీతో సత్తాచాటిన కరణ్‌ను దురదృష్టం నీడలా వెంటాడింది. ఎంతలా అంటే వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారత బ్యాటర్‌గా నిలిచినా.. మళ్లీ జాతీయ జట్టులోకి రావడానికి ఎనిమిదేండ్లు పట్టింది. దీని వెనుక అతని కఠోర శ్రమ దాగుంది. దేశవాళీ టోర్నీల్లో విదర్భ తరఫున టన్నుల కొద్దీ పరుగులు సాధించిన ఈ 33 ఏండ్ల క్రికెటర్‌కు రీఎంట్రీ అసలు కలిసి రావడం లేదు. డియర్ క్రికెట్ గివ్ మీ చాన్స్ అన్న కరణ్‌కు అసలు ఈ క్రికెటర్‌ను ఎందుకు జట్టులోకి తీసుకున్నారన్న అపవాదును అతి త్వరలోనే మూటగట్టుకున్నాడు. ఇంగ్లండ్‌తో ముగిసిన మూడు టెస్టుల్లో నాయర్ 21.83 సగటుతో 131 పరుగులకే పరిమితమయ్యాడు.ఇందులో వరుసగా 0, 20, 31, 26, 40, 14 పరుగులతో ఘోరంగా నిరాశపరిచాడు. ఎనిమిదేండ్ల తర్వాత వచ్చిన తొలి పోరులోనే గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగి విమర్శల పాలయ్యాడు. లార్డ్స్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కీలకమైన మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నాయర్..బ్రెండన్ కార్స్ వేసిన ఇన్‌స్వింగ్ డెలివరీకి బలయ్యాడు. బంతిని సరిగ్గా అంచనా వేయని నాయర్ అప్పనంగా వికెట్ ఇచ్చుకున్నాడు. తద్వారా టీమ్ఇండియా వికెట్ల పతనానికి గేట్లు తెరుచుకున్నాయని ప్రముఖ వ్యాఖ్యాత రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఓవైపు టాపార్డర్‌లో జైస్వాల్, రాహుల్, కెప్టెన్ గిల్, రిషబ్ పంత్ పోటీపడీ సెంచరీలు చేస్తుంటే.. నాయర్ మాత్రం ఘోరంగా విఫలమవుతున్నాడు. నాయర్‌కు బదులుగా యువ బ్యాటర్ సాయి సుదర్శన్‌కు మరో అవకాశమివ్వాలని మాజీ క్రికెటర్లు దీప్‌దాస్ గుప్తా, సంజయ్ మంజ్రేకర్ ఘంటాపథంగా చెబుతుంటే అనిల్ కుంబ్లే మాత్రం అతనికి మరో అవకాశమివ్వాలని మద్దతుగా నిలిచాడు. మొత్తంగా నాల్గో టెస్టులో నాయర్‌పై వేటు దాదాపు ఖాయం కాగా, సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్‌లో ఎవరికి బెర్తు దక్కుతుందో అన్నది ఆసక్తికరంగా మారింది.

# అంబానీ చేతికి మరో దిగ్గజ సంస్థ

## ఇక ఆ మార్కెట్‌లోనూ రిలయన్స్‌కు తిరుగులేనట్లే



**ముంబై, జూలై 18:** భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగంలో తన ఆధిపత్యాన్ని చాటుతూ.. దిగ్గజ సంస్థ కెల్వినేటర్‌ను రిలయన్స్ రిటైల్ కొనుగోలు చేసింది. దేశవ్యాప్తంగా వినియోగదారులకు అసమానమైన విలువ, ఎంపికను అందించడం ద్వారా కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగం భవిష్యత్తును రూపొందించడంలో రిలయన్స్ రిటైల్ నిబద్ధతకు ఈ కొనుగోలు నిదర్శనంగా నిలిచింది. ఒక శతాబ్దానికి పైగా నమ్మకం, ఆవిష్కరణలకు పర్యాయపదంగా ఉన్న బ్రాండ్ కెల్వినేటర్, ప్రపంచవ్యాప్తంగా గృహ వినియోగం కోసం ఎలక్ట్రిక్ రిఫ్రిజిరేషన్‌కు మార్గదర్శకత్వం వహించింది. భారతదేశంలో ఇది 1970, 80లలో "ది కూలెస్ట్ వన్" అనే చిరస్మరణీయ ట్యాగ్‌లైన్‌తో ఐకానిక్ హోదాను సాధించింది. దాని అత్యాధునిక సాంకేతికత, అత్యుత్తమ పనితీరు, శాశ్వత నాణ్యత, అసాధారణ విలువకు ఇప్పటికీ మంచి ఆదరణ ఉంది.కెల్వినేటర్ గొప్ప ఆవిష్కరణల వారసత్వాన్ని రిలయన్స్ రిటైల్ విస్తారమైన, అసమానమైన రిటైల్ నెట్‌వర్క్‌తో అనుసంధానించడం ద్వారా కంపెనీ గణనీయమైన వినియోగదారు విలువను అన్‌లాక్ చేయడానికి, భారతదేశం అంతటా వేగంగా విస్తరిస్తున్న ప్రీమియం గృహోపకరణాల మార్కెట్‌లో వృద్ధిని వేగవంతం చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ సినర్జీ ప్రతి భారతీయ గృహానికి అధిక-నాణ్యత, ప్రపంచవ్యాప్తంగా బెంచ్‌మార్క్ చేయబడిన ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా చేస్తుందనడంలో సందేహం లేదు." సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం, అర్థవంతమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉంచడం ద్వారా ప్రతి భారతీయుడి విభిన్న అవసరాలను తీర్చడ సాంకేతికత, అత్యుత్తమ పనితీరుమే మా లక్ష్యం" అని రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇషా ఎం అంబానీ అన్నారు. "కెల్వినేటర్ కొనుగోలు ఒక కీలకమైన క్షణాన్ని సూచిస్తుంది, ఇది భారతీయ వినియోగదారులకు విశ్వసనీయ ప్రపంచ ఆవిష్కరణల సమర్పణను గణనీయంగా విస్తృతం చేయడానికి మాకు వీలు కల్పిస్తుంది. దీనికి మా సాటిలేని స్థాయి, సమగ్ర సేవా సామర్థ్యాలు, మార్కెట్-లీడింగ్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ శక్తివంతంగామద్దతులభిస్తుంది." అని అన్నారు.

# జియో నుంచి సరికొత్త స్టార్టర్ ప్యాక్



జియో నుంచి సరికొత్త స్టార్టర్ ప్యాక్

హైదరాబాద్, జూన్ 18, 2025: కొత్తగా స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసే వినియోగదారులకు సరికొత్త డిజిటల్ అనుభవాన్ని అందించేందుకు రిలయన్స్ జియో స్టార్టర్ ప్యాక్‌ను ప్రారంభించింది. కేవలం ?349 తో కస్టమర్లు జియో స్టార్టర్ ప్యాక్‌ను పొందవచ్చు. కొత్త మొబైల్ పరికరాన్ని కొనుగోలు చేసే కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ ప్యాక్ డిజిటల్ యుటిలిటీ, అనుభవాన్ని పెంచే లక్ష్యంతో శక్తివంతమైన ప్రయోజనాలను అందిస్తుందిఈ ప్రయోజనాలను ఒకే ఆఫర్‌లో అందించడం ద్వారా కొత్త వినియోగదారులకు డిజిటల్ అనుభవాన్ని సులభతరం చేయడం జియో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఆఫర్ కొత్త స్మార్ట్‌ఫోన్ కొనుగోలుదారులు, బహుళ ప్లాట్‌ఫామ్‌లలో జియో అనుభవాన్ని అన్వేషించాలనుకునే వారికి విస్తృతంగా ప్రయోజనం చేకూర్చనుంది. తెలంగాణ, ఆంధ్ర పదేశ్ వ్యాప్తంగా ఉన్న జియో రిటైలర్లు, పార్టనర్ అవుట్‌లెట్ల వద్ద ఈ స్టార్టర్ ప్యాక్ అందుబాటులో ఉంటుంది.మొబైల్, బ్రాడ్‌బ్యాండ్ విభాగాల్లో జియో ఆధిపత్యంఆంధ్రప్రదేశ్ టెలికాం సర్కిల్ (తెలంగాణ ఆంధ్రప్రదేశ్)లో జియో మరోసారి తన ఆధిపత్యాన్ని నిరూపించింది. ఏప్రిల్ 2025కి విడుదలైన నివేదిక ప్రకారం, జియో వైర్‌లెస్ మొబిలిటీ, వైర్‌లైన్ బ్రాడ్‌బ్యాండ్, 5ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ విభాగాలలో అద్భుతమైన సబ్‌స్క్రైబర్ వృద్ధిని చూపించింది.అత్యంత పోటీ ఉన్న వైర్‌లెస్ (మొబైల్) విభాగంలో, జియో ఏప్రిల్ 2025లో అత్యధిక నెట్ సబ్‌స్క్రైబర్ జోడింపుతో టాప్ లో నిలిచింది. %ు=ూా×% డేటా ప్రకారం, జియో 95,310 కొత్త సబ్‌స్క్రైబర్లను జోడించి, మార్చి 2025లో 3,17,76,074 ఉన్న మొత్తం వినియోగదారులను ఏప్రిల్ 2025లో 3,18,71,384కి పెంచింది. జియో ఫైబర్ లోనూ టెలికాం సర్కిల్‌లో జియో ముందంజలో ఉంది. ఏప్రిల్ 2025లోనే జియో ఫైబర్ 54,000కి పైగా కొత్త సబ్‌స్క్రైబర్లను జోడించి, మొత్తం వైర్లైన్ సబ్‌స్క్రైబర్ బేస్‌ను సుమారు 1.66 మిలియన్లకు విస్తరించింది. వేగంగా విస్తరిస్తున్నవిభాగంలో, జియో ఎయిర్‌ఫైబర్ తెలుగు రాష్ట్రాలలో స్పష్టమైన మార్కెట్ లీడర్‌గా నిలిచింది. ఏప్రిల్ 2025 నాటికి జియో ఎయిర్‌ఫైబర్ దేశవ్యాప్తంగా 6.14 మిలియన్లకి పైగా సబ్‌స్క్రైబర్లను కలిగి ఉంది. ఇందులో సింహ భాగం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉండటం గమనార్హం. సర్కిల్‌లో జియో ఎయిం ఫైబర్ సబ్‌స్క్రైబర్ బేస్ జనవరి 2025లో 427,439 నుంచి ఏప్రిల్‌లో 523,000కి పెరిగి, ప్రాంతంలో 80%కి పైగా మార్కెట్ షేర్‌ను దక్కించుకుంది. ఈ వృద్ధికి జియో వేగవంతమైన 5%+% ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అమలు, సరసమైన ధరలు, రూరల్, సెమీ-పట్టణ ప్రాంతాలలో ఫైబర్ కేబుల్స్ వేసే సమస్యలను అధిగమించి హై-స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ అందించే సామర్థ్యం కారణమని చెప్పవచ్చు.

# ఆర్‌సీబీదే తప్పు చిన్నస్వామి

## ఘటనపై కర్నాటక ప్రభుత్వ నివేదిక వెల్లడి



**బెంగళూరు** : గత నెలలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) యాజమాన్యానిదే తప్పు అని కర్నాటక ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. జూన్ 3న ముగిసిన ఐపీఎల్-18 ఫైనల్‌లో 18 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఆర్‌సీబీ టైటిల్ గెలిచింది. కానీ ఆ జట్టు విజయోత్సవ పరేడ్‌కు సంబంధించి ఫార్మాట్ ప్రకారం అనుమతులు తీసుకోలేదని నివేదిక వెల్లడించింది. నివేదిక ప్రకారం.. ఆర్‌సీబీ యాజమాన్యం విక్టరీ పరేడ్ గురించి పోలీసులకు సమాచారం మాత్రమే ఇచ్చింది తప్ప సరైన అనుమతులు తీసుకోలేదు. సాధారణంగా ఇలాంటి వేడుకలకు పోలీసుల నుంచి ఏడు రోజుల ముందు పర్మిషన్ తీసుకోవాలి. కానీ ఆర్‌సీబీ మాత్రం తమ విజయోత్సవ వేడుకలపై పోలీసులకు ఎలాంటి సమాచారమివ్వకుండానే జూన్ 4న ఉదయం స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లితో వీడియో చేయించడంతో ఈ కార్యక్రమానికి వచ్చేందుకు జనం ఎగబడ్డారు. చిన్నస్వామి సామర్థ్యం 35 వేలు మాత్రమే అయినప్పటికీ సుమారు 3 లక్షల మంది జనం రావడం తొక్కిసలాటకు కారణమైంది. నిర్వాహకులకు కార్యక్రమం గురించి సరైన ప్రణాళికలు లేకపోవడం, అధికారులకు ముందస్తు సమాచారం అందించడంలో వైఫల్యమే ఈ ఘటనకు కారణమని ప్రభుత్వం నివేదికలో పేర్కొంది. ఇదిలాఉండగా ఈ నివేదికపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆర్‌సీబీతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి (సిద్ధరామయ్య), ఉప ముఖ్యమంత్రి (డీకే శివకుమార్) కూడా ప్రజలన రావాలని ఆహ్వానించారని.. కానీ ఇప్పుడు కోహ్లి, ఆర్‌సీబీ మీద నిందలు వేస్తున్నదని బీజేపీ నాయకుడు అరవింద్ బెల్లాడ్ విమర్శించారు. ఒకవేళ ఆర్‌సీబీ యాజమాన్యమే ఘటనకు కారణమయ్యింటే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు అధికారులను ఎందుకు సస్పెండ్ చేసిందని ఆయన ప్రశ్నించారు.


# నాలుగో టెస్టులో అతడికి చోటిస్తే భారత్‌కు విజయం



ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భారత్ వెనుకబడింది. మాంచెస్టర్ వేదికగా జరిగే నాలుగో టెస్టులో గెలిస్తేనే సిరీస్ సొంతమయ్యేది. ఈ నేపథ్యంలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, హెడ్ కోచ్ గంభీర్‌పై తీవ్ర ఒత్తిడి ఉందని అనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. అయితే, నాలుగో టెస్టులో విజయం సాధించేందుకు కుల్‌దీప్ యాదవ్‌ను రంగంలోకి దించాలని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ సూచించాడు.టీమిండియా స్క్వాడ్‌లో భాగమైనప్పటికీ కుల్‌దీప్‌కు ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఇంకా చోటు దక్కలేదు. ఇప్పటి వరకూ అతడు ఇంగ్లండ్‌పై ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ నేపథ్యంలో కుల్‌దీప్‌ను రంగంలోకి దించాలని క్లార్క్ సూచించాడు. 'ఇండియా అద్భుతంగా ఆడింది. ముఖ్యంగా జడేజా ప్రదర్శన అద్భుతం. అయితే నేనొక విషయం బహిరంగంగా చెప్పదలుచుకున్నాను. ప్లేయింగ్ ఎలెవెన్‌లో కుల్‌దీప్‌కు చోటివ్వాలి. అతడిని రంగంలోకి దించండి. ఎలాగొలా ఈ పని చేయండి"వాస్తవానికి వాషింగ్టన్ సుందర్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అవసరమైనప్పుడు రన్స్ కూడా స్కోర్ చేశాడు. ఇక జడేజా పర్ఫార్మెన్స్ అద్భుతం. ఎన్నో సందర్భాల్లో జట్టుకు అండగా నిలిచాడు. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అయితే, మూడో టెస్టులో అతడికి మరో ఎండ్‌లో మద్దతుగా ఎవరైనా ఉంటే బాగుండేది. అతడికీ ఇదే అనిపించి ఉంటుంది' అని అన్నాడు. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో భారత్ 22 పరుగుల స్వల్ప తేడాతో ఓటమి చవి చూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో క్లార్క్ సూచనను గిల్, గంభీర్ స్వీకరిస్తారో లేదో తెలియాల్సి ఉంది.ఇక మాంచెస్టర్‌లో జరగనున్న నాలుగో టెస్టులో బుమ్రా అందుబాటులోకి వస్తాడా రాడా అన్న అంశంపై కూడా ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ సిరీస్‌లో భారత్ గెలవాలంటే నాలుగో టెస్టులో భారత్‌కు విజయం తప్పనిసరి. అయితే, బుమ్రాను బరిలోకి దించేందుకు టీమిండియా కూడా సుముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది. 'చివరి రెండు టెస్టుల్లో ఏదోక దాంట్లో అతడిని రంగంలోకి దించుతాము. కీలకమైన నాలుగో టెస్టులోనే బుమ్రాను దింపే అవకాశం ఉంది. అయితే, ఈ విషయంపై మాంచెస్టర్‌లోనే నిర్ణయం తీసుకుంటాము' అని అసిస్టెంట్‌కోచ్ రియనె టెన్ డోస్కాటే తెలిపాడు.

# టీసీఎస్‌లో భయం భయం. కొత్త

## పాలసీతో ఎంప్లాయీస్‌లో గుబులు



ముగిసిన 35 రోజుల బెంచ్ పాలసీ డెడ్‌లైన్ లేఆఫ్‌లు, డిమోషన్లపై పెరుగుతున్న ఆందోళనకేంద్రం జోక్యానికి ఉద్యోగ సంఘాల లేఖఆడుతూ పాడుతూ పని, ఆకర్షణీయ వేతనాలు, విలాసవంతమైన జీవితం. ఇదీ.. ఐటీ రంగంలో కొలువుల తీరు. అయితే నిన్నమొన్నటిదాకా ఇలా ఉండచ్చేమోగానీ.. ఇప్పుడు మాత్రం సీన్ రివర్సైంది. కొరవడిన ఉద్యోగ భద్రత, జీతాల్లో కోతలు, ఒత్తిడితో కూడిన జీవనం.ఇదీ.. ఐటీ రంగ ఉద్యోగుల ప్రస్తుత పరిస్థితి. సాంకేతిక మార్పులు, పెరుగుతున్న పోటీ, పడిపోతున్న ఆదాయం ఇలా.. ఎన్నెన్నో అంశాలు ఐటీ కంపెనీలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే టీసీఎస్ ఓ కొత్త పాలసీని తీసుకొచ్చింది. ఇప్పుడిది అటు ఉద్యోగుల్లో, ఇటు పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది.న్యూఢిల్లీ, జూలై 17: దేశీయ ఐటీ రంగ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తెచ్చిన కొత్త పాలసీ ప్రకంపనల్ని సృష్టిస్తున్నది. గత నెల జూన్ 12న అమల్లోకి వచ్చిన ఈ విధానంలో 35 రోజుల బెంచ్ పాలసీ డెడ్‌లైన్ తాజాగా ముగిసింది. దీంతో సంస్థ ఉద్యోగులకు గుబులు పట్టుకుంటున్నది. వేలాది ఉద్యోగులు తమ భవిష్యత్తుపై అనిశ్చితిని చూడాల్సి వస్తున్నది మరి. కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు అన్ని విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు ఈ పాలసీ వర్తిస్తుండటం గమనార్హం.ఏమిటీ కొత్త పాలసీ?ఏ ప్రాజెక్టులో భాగస్వామి కాకుండా ఏడాదిలో గరిష్ఠంగా 35 రోజుల కంటే ఎక్కువ రోజులు సంస్థలో పనిచేసే ఏ ఉద్యోగీ ఉండరాదు. అలా ఉన్నట్టైతే వారి ఉద్యోగం రిస్క్‌లో పడ్డట్టే. ఫ్రెషరైతే ఉద్యోగాల్ని కోల్పోయే ప్రమాదం ఉంది. అలాగే పైస్థాయి ఉద్యోగులైతే కిందిస్థాయికి దిగజారే వీలున్నది. సీనియర్ ఉద్యోగులకు పదోన్నతులు దక్కకపోవచ్చు. వేతనాలు, ఇతర అలవెన్సుల్లో కోతలుపడే అవకాశాలూ లేకపోలేదు. ఇక ఏడాది కాలవ్యవధిలో ప్రతీ ఉద్యోగి నేరుగా క్లైయింట్ లేదా ప్రాజెక్టుతో కనీసం 225 రోజులు తప్పక పనిచేయాల్సి ఉంటుంది. మిగతా సమయాన్ని ఇంటర్నల్ టాస్క్‌లు, శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఏఐ-క్లౌడ్ టెక్నాలజీ వంటి కొత్త సాంకేతికతల్ని అందిపుచ్చుకోవడం, ఇతర కార్యకలాపాల కోసం వెచ్చించవచ్చు. ఉద్యోగులేమంటున్నారు? కొత్త పాలసీతో తాము విపరీతమైన ఒత్తిడిలోకి వెళ్లిపోతునామని టీసీఎస్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శిక్షణలో తాము నేర్చుకున్న పనుల్లోకి కాకుండా వేరే బాధ్యతల్ని అప్పగిస్తున్నారని వాపోతున్నారు. ఈ క్రమంలో నే ఉద్యోగ భద్రత, పదోన్నతులు, ప్రాజెక్టుల కేటాయింపుల వంటి అంశాల్లో వారికి దిగులు పట్టుకుంటున్నది. 'వినియోగం ఆధారంగా ఉద్యోగుల్ని హేతుబద్ధీకరించడం ఇదే తొలిసారి. ఉద్యోగాల తొలగింపునకే ఇది దారితీయగలదు' అని సోషల్ మీడియా వేదిక రెడిట్‌లో ఓ టీసీఎస్ ఉద్యోగి పేర్కొన్నారు. అలాగే 'టీసీఎస్‌లో నేను ఇటీవలే చేరాను. జావాలో శిక్షణ పొందుతున్నాను. కానీ నెల రోజులు కూడా కాకముందే అందుకు భిన్నంగా సపోర్టింగ్ ప్రాజెక్టులో చేరాలన్న ఒత్తిళ్లు వస్తున్నాయి' అని మరో ఉద్యోగి చెప్తున్నారు.ద్యోగ సంఘాల మాట.టీసీఎస్ కొత్త విధానంపై ఐటీ ఎంప్లాయీస్ యూనియన్.. నాస్కెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనెట్ (ఎన్ఐటీఈఎస్) తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం జోక్యాన్ని కోరుతూ కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయాకు ఓ లేఖను కూడా రాసింది. కంపెనీ పాలసీ అమానవీయంగా ఉందని, ఉద్యోగులు మానసిక క్షోభకు గురయ్యేలా చేస్తున్నదని, ఈ తరహా కఠిన విధానాలను అడ్డుకోవాలని ఇందులో ఎన్ఐటీఈఎస్ అధ్యక్షుడు హర్‌ప్రీత్ సింగ్ సలుజా కోరారునిజానికి టీసీఎస్ నూతన విధానం.. పనిచేయని ఉద్యోగులపైనేగాక, నైపుణ్యం ఉండి కూడా తాత్కాలికంగా ప్రాజెక్టులు దొరకని ఉద్యోగుల్నీ శిక్షించేలా ఉందన్నారు. అయితే చాలామంది ఉద్యోగులు ప్రాజెక్టుల్ని ఏండ్ల తరబడి తిరస్కరిస్తూ సొంత పనుల్ని చేసుకుంటున్నారని.. అలాంటివారిని వదిలించుకొని, సమర్థులకు అవకాశాలు రావాలంటే కంపెనీ పాలసీ సరైనదేనంటున్న ఉద్యోగులూ ఉంటున్నారు. ఉద్యోగుల్లో నైపుణ్యాలను పెంచేందుకు కంపెనీ పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నది. తద్వారా బెంచ్ టైమ్‌ను తగ్గించడానికి కృషి చేస్తున్నాం. శిక్షణ, డిమాండ్, నైపుణ్యం ఆధారంగా ఉద్యోగులకు ప్రాజెక్టుల్ని కేటాయిస్తాం. అయినా క్లయింట్ల అవసరాలకు తగ్గట్టుగా ప్రాజెక్టులుంటాయి. మన (ఉద్యోగుల) వ్యక్తిగత ఛాయిస్‌గా ఉండవు. నిజానికి ఎప్పట్నుంచో వేచిచూసిన నిర్మాణాత్మక విధానమే ఈ కొత్త పాలసీ. ఇందులో ఉద్యోగులు తమ కెరియర్ కోసం బాధ్యతాయుతంగా పనిచేయగలుగుతారు.

-కే కృతీవాసన్, టీసీఎస్ సీఈవో, ఎండీ

# మై బేబి' రివ్యూ తమిళ సూపర్ హిట్
# తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుందా




నటీనటులు: అథర్వ, నిమిషా సజయన్, చేతన్, బాలాజీ శక్తివేల్, రమేష్ తిలక్, మహ్మద్ జీషన్ అయ్యుబ్ తదితరులుదర్శకత్వం: నెల్సన్ వెంకటేశన్ నిర్మాత: సురేష్ కొండేటి సహ నిర్మాత: సాయి చరణ్ తేజ పుల్లాసినిమాటోగ్రఫి: పార్తీపన్ ఎడిటింగ్: వీజే సాబు జోసెఫ్ మ్యూజిక్: జిబ్రాన్ వాయిబోదా (బీజీఎం) బ్యానర్: సురేష్ కొండేటి ఫిలింస్, ఒలంపియా మూవీస్ ఇటీవల తమిళంలో విడుదలై భారీ విజయం సాధించిన చిత్రం ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఎస్.కె. పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాత సురేష్ కొండేటి ఈ చిత్రాన్ని 'మై బేబి' పేరుతో తెలుగులోకి విడుదల చేశారు. నెల్సన్ వెంకట్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో తమిళ నటుడు అథర్వ మలయాళం నటి నిమిషా సజయన్ కీలక పాత్రల్లో నటించారు. గతంలో 'ప్రేమిస్తే', 'జర్నీ', 'షాపింగ్ మాల్', 'పిజ్జా' వంటి విజయ వంతమైన అనువాద చిత్రాలను అందించిన సురేష్ కొండేటి మై బేబీ అంటూ రావడంతో ఈ సినిమా ఎలా ఉందని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతమేరకు ఆకట్టుకుందో రివ్యూలో చూద్దాం. కథ ఈ చిత్రం ఆనంద్ (అథర్వ), దివ్య (నిమిషా సజయన్) అనే జంట చుట్టూ తిరుగుతుంది. ఆనంద్ తన ఫస్ట్ లవ్ ఫెయిల్ అవ్వడం వలన మందుకి బానిసగా మారతాడు. మరోవైపు దివ్య బోర్డర్‌లైన్ పర్సనాలిటీ డిజార్డర్ అనే మానసిక సమస్యతో బాధపడుతూ ఉంటుంది. వీరిద్దరికి అనుకో కుండా పెళ్లి జరుగుతుంది. అయితే ఆనంద్ దివ్య మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని, ఆమెను ప్రేమిస్తాడు. వారిద్దరూ సంతోషంగా జీవిస్తారు. ఈ క్రమంలోనే దివ్య గర్భవతి అవుతుంది, వారికి ఒక బాబు పుడతాడు. అయితే బిడ్డ పుట్టిన కొన్ని నిమిషాలకే, ఆ బిడ్డ తమది కాదని, ఎవరో ఆసుపత్రిలో మార్చే శారని దివ్య పదేపదే చెబుతుంది. ఆమె మాన సిక స్థితి కారణంగా మొదట ఎవరూ ఆమె మాటలు నమ్మరు. కానీ ఆనంద్ తన భార్య మాటలను నమ్మి, నిజం తెలుసుకోవడానికి బయలుదేరతాడు. ఆనంద్ తన బిడ్డను కనుగొనడానికి వెళ్లిన క్రమంలో పిల్లలను కిడ్నాప్ చేసి అమ్ముకునే ఒక పెద్ద నెట్‌వర్క్‌ను కనుగొంటాడు. అయితే ఈ నెట్‌వర్క్‌ని నడిపిస్తుంది ఎవరు. ఆనంద్ ఈ నెట్‌వర్క్‌ని ఎలా కనిపెట్టాడు. దివ్య తనకి పుట్టిన బిడ్డని మార్చేశారు అని ఎలా తెలుసుకు ంటుంది అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. విశ్లేషణతమిళంలో ఘన విజయం సాధించిన చిత్రాన్ని తెలుగులోకి మై బేబీ పేరుతో డబ్బింగ్ చేసి విడుదల చేశారు నిర్మాతలు. ఈ సినిమా విషయానికి వస్తే దర్శకుడు నెల్సన్ వెంకటేశన్ ఎంచుకున్న కథాంశం అత్యద్భుతంగా ఉందని చెప్పవచ్చు. ఆ కథాంశాన్ని తెరపైకి తీసుకురావడానికి ఆయన చేసిన పరిశోధన, దాన్ని సన్నివేశాలుగా మలిచిన తీరు అద్భుతంగా ఆకట్టుకుంటుంది. కథ అనుక్షణం ఆసక్తికరంగా, ఉత్కంఠభరితంగా సాగుతూ అనేక మలుపులు తిరుగుతుంది. ప్రేక్షకుడిని చివరి వరకు ఊపిరి బిగబట్టి చూసేలా దర్శకుడు నెల్సన్ వెంకటేశన్. సినిమాలో ఒక్క సన్నివేశం కూడా అనవసరం అని చెప్పడానికి వీలు లేకుండా ప్రతి ఫ్రేమ్ చాలా చక్కగా రూపొందించారు. నటీనటులపెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే, ఈ సినిమా కథలో ఆనంద్‌గా అథర్వ, దివ్యగా నిమిషా సజయన్, మరియు కానిస్టేబుల్‌గా బాలాజీ శక్తివేల్ల నటన హైలైట్‌గా నిలిచింది. బ్రేకప్ అయిన ప్రేమికుడిగా, బిడ్డను కోల్పోయిన తల్లి వేదనను అర్థం చేసుకుని న్యాయం చేయాలనుకునే భర్తగా, అలాగే తన కన్నబిడ్డను కాపాడుకోవ డానికి ఎంతకైనా తెగించే తండ్రిగా అథర్వ నటన చాలా బాగుంది. నటనతో పాటు యాక్షన్ సీన్లలో కూడా అద్భుతంగా రాణిం చాడు. మానసిక సమస్యతో బాధపడే యువతిగా, పుట్టిన కొడుకు దక్కని తల్లిగా నిమిషా సజయన్ అద్భుతంగా నటించింది. ఇక అథర్వ కు తోడుగా కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన బాలాజీ శక్తివేల్, తన ఫీల్‌గుడ్ పెర్ఫార్మెన్స్‌తో సినిమాను కొత్త జోన్‌లోకి తీసుకెళ్లాడు. మహ్మద్ జీషన్ అయ్యుబ్ పాత్ర నిడివి తక్కువే అయినా, గుర్తుండిపోయే నటనను ప్రదర్శించాడు. టెక్నికల్ జీబ్రాన్‌కు ఫుల్ మార్కులు వేయాల్సి ందే. ముఖ్యంగా సెకండాఫ్ ఎమోషనల్ సీన్లలో, యాక్షన్ సన్నివేశాల్లో, అలాగే క్లైమాక్స్‌లో వచ్చే టెంపుల్ ఎపిసోడ్‌లో మ్యూజిక్‌తో జీబ్రాన్ అదరిపించేశాడు. ఇక సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ కూడా తాము ఏ మాత్రం తక్కువ కాదనే విధంగా సినిమాను పరుగులు పెట్టించాయి. ఈ సినిమాలో ప్రొడక్షన్ వాల్యూస్ చాలా ఉన్నతంగా ఉన్నాయి. అలాగే పాత్రలకు నటీనటుల ఎంపిక చాలా బాగుంది. చివరిగా స్క్రీన్ మీద నుంచి తల తిప్పుకుండా చూసేలా ఈ సినిమా ఉంటుంది. చాలా రోజుల తర్వాత ఒక మంచి కంటెంట్ ఉన్న సినిమా చూశాను అనే భావన మీకు కూడా కలుగుతుంది. థియేటర్లలో ఈ సినిమాను చూసి మంచి అనుభూతిని పొందండి.

# మోనికా బెల్లూచి సాంగ్ కోసం పూజా హెగ్డే కష్టాలు



సినిమాల్లో చూసేటప్పుడు కలర్‌ఫుల్‌గా, ఎంటర్‌టైనింగ్‌గా కనిపించే పాటల వెనుక అసలు కథ వేరే ఉంటుంది. ఆ డ్యాన్స్ లు, కాస్ట్యూమ్స్, విజువల్స్ క్రియేట్ చేయడానికి ఆర్టిస్టులు పడే కష్టం గురించి తక్కువమంది మాత్రమే ఆలోచిస్తారు. అలాంటి ఒక అద్భుతమైన పాటగా తాజాగా సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న 'కూలీ' సినిమాలోని స్పెషల్ సాంగ్ "మోనికా బెల్లూచి" నిలిచింది. ఈ పాటలో పూజా హెగ్డే మెరిసిపోతుండగా, ఆమెకు జతగా సౌబిన్ షాహిర్ కూడా స్టెప్పులు వేసినారు. ఇప్పటికే పాటకు తెలుగు, తమిళ, హిందీ భాషల్లో 20 మిలియన్లకు పైగా వ్యూస్ రావడంతో సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఈ పాటకు వస్తున్న విశేష స్పందనపై పూజా హెగ్డే తన సోషల్ మీడియా ఖాతాలో భావోద్వేగంతో కూడిన పోస్ట్ పెట్టింది. ఈ పాట తన కెరీర్‌లో ఫిజికల్‌గా చాలా కష్టపడ్డ పాట అని చెప్పిన పూజా, కాలు బెణికిన తర్వాత చేసిన ఫస్ట్ సాంగ్ ఇదే అని పేర్కొన్నారు. తీవ్రమైన ఎండ, వేడి, దుమ్ము మధ్య ఈ పాటను షూట్ చేయాల్సి వచ్చిందని, అయినా ఆ కష్టాలు ప్రేక్షకులకు కనిపించకుండా గ్లామర్‌ను మాత్రమే పంచేందుకు తాను తన శక్తిమేర కృషి చేసినట్టు తెలిపారు. ఈ పాటను శివరాత్రి రోజున షూట్ చేసినట్టు పేర్కొంది. ఆ రోజు తాను ఉపవాసంగా ఉన్నప్పటికీ ఎటువంటి వెనుకడుగు వేయకుండా పూర్తి డెడికేషన్‌తో పని చేసినట్లు పూజా తెలిపారు. "ఈ పాటకు నా బెస్ట్ ఇచ్చాను%ొ% థియేటర్లలో ఈ పాట వస్తే అందరూ స్టెప్పులు వేస్తారు! అంటూ అభిమానులను ఉత్సాహపరిచారు. పూజా హెగ్డే నటన, డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో పాటు పాటకి ఉన్న బీట్స్ ఈ పాటను మాస్ సాంగ్‌గా మార్చాయి. యువత మాత్రమే కాకుండా ఫ్యామిలీ ఆడియెన్స్‌లో కూడా ఈ పాటకు క్రేజ్ పెరుగుతోంది. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్ ఆగస్ట్ 14న థియేటర్లలో విడుదల కాబోతుంది. ఈ సినిమాలో రజినీకాంత్‌తో పాటు ఉపేంద్ర, నాగార్జున, ఆమిర్ ఖాన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సినిమా మీద ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. 'మోనికా బెల్లూచి' సాంగ్ హైప్ సినిమాకు మరింత బజ్ తెచ్చింది.

# మోస్ట్ పాపులర్ ఇండియన్
# సెలబ్రిటీలుగా ప్రభాస్, సమంత

ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ ప్రతినెల దేశంలోని సెలబ్రిటీల గురించి సర్వే నిర్వహించి.. టాప్ పొజిషన్‌లో ఉన్న సెలబ్రె టీల జాబితాలను విడుదల చేస్తుందన్న విష యం తెలిసిందే. ఈ క్రమంలోనే జూన్ నెలకు సంబంధించిన మోస్ట్ పాపులర్ మేల్, ఫిమేల్ స్టార్స్ సర్వే జాబితాను ఆర్మాక్స్ వెల్లడించింది. ఈ లిస్ట్‌లో ప్రభాస్ టాప్ ప్లేస్‌లో నిలిచాడు. ప్రభాస్ తర్వాత మోస్ట్ పాపులర్ నటులలో తమిళ నటుడు దళపతి విజయ్ దక్కించుకు న్నాడు. ఆయన తర్వాత ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ మూడో స్థానం సంపాదించారు. పుష్ప సిరీస్‌తో ఆయనకు దేశవ్యాప్తంగా ఫాలోయింగ్ పెరిగిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ నాలుగో స్థానంలో, తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ ఐదో స్థానంలో నిలిచారు. అలాగే మహేశ్ బాబు 6 స్థానంలో, జూనియర్ ఎన్టీఆర్ 7వ స్థానంలో, రామ్ చరణ్ 8వ స్థానంలో, అక్షయ్ కుమార్ 9వ స్థానంలో, నేచురల్ స్టార్ నాని 10వ స్థానంలో నిలిచారు. హీరోయిన్‌లలో స్టార్ సమంత మరోసారి అగ్రస్థానం సంపాదించి తనకు ఎదురు లేదని నిరూపించుకుంది. సమంత తర్వాత 2వ స్థానంలో అలియాభట్,





3వ స్థానంలో దీపిక పదుకొణె, 4వ స్థానంలో త్రిష, 5వ స్థానంలో కాజల్ అగర్వాల్, 6వ స్థానంలో సాయిపల్లవి, 7వ స్థానంలో లేడీ సూపర్‌స్టార్ నయనతార, 8వ స్థానంలో రష్మిక మందన్న, 9వ స్థానంలో కీర్తి సురేష్, 10వ స్థానంలో మిల్కీ బ్యూటీ తమన్నా నిలిచారు.

# 'విశ్వంభర' స్టోరీ లైన్ చెప్పిన దర్శకుడు

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'విశ్వంభర' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. సోషియో-ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిసు ్తంది. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మి స్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా స్టోరీ లైన్‌ని తాజాగా పంచుకున్నాడు దర్శకుడు వశిష్ఠ.మన పురాణాల ప్రకారం మొత్తం 14



లోకాలు (పైన 7, కింద 7) ఉన్నాయి. ఇందులో యమలోకం, స్వర్గలోకం, పాతాళ లోకం వంటి లోకాలను ప్రేక్షకులు ఇప్పటికే చూశారని.. అయితే 'విశ్వంభర' సినిమాలో వీటన్నింటినీ దాటి పైకి వెళ్లాను. బ్రహ్మదేవుడు కొలువై ఉండే సత్యలోకం నేను చూపించబో తున్నా. ఈ 14 లోకాలకు సత్యలోకమే మూలం. ఈ సినిమా కథ విషయానికి వస్తే, హీరో నేరుగా ఆ సత్యలోకానికి ఎలా వెళ్తాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తీసుకువస్తాడు? అనేదే ఈ 'విశ్వంభర' కథ.

# యనతో నటించడం నా అదృష్టం



పవన్ కల్యాణ్‌తో కలసి నటించే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఎంతో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న పవన్ సినిమా ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువవుతుంది. వేరే వంద సినిమాలు చేసినా ఒకటే...పవన్ కల్యాణ్‌తో ఒక్క సినిమా చేసినా ఒకటే. ఈ ప్రయాణంలో ఆయన నుంచి ఎంతో నేర్చుకున్నా' అని అన్నారు హీరోయిన్ నిధి అగర్వాల్. ఆమె కథానాయికగా నటించిన 'హరి హర వీరమల్లు' సినిమా ఈనెల 24న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో చిత్ర విశేషాలు పంచుకొన్నారుఈ సినిమాలో నా పాత్ర పేరు 'పంచమి'. చాలా శక్తిమంతమైన పాత్ర అది. పాత్రకు తగ్గట్టుగా స్టైలిస్ట్ ఐశ్వర్య దుస్తులను, ఆభరణాలను అద్భుతంగా రూపొందించారు. పవన్ కల్యాణ్‌కి, నాకు మధ్య వచ్చే సన్నివేశాలు బాగుంటాయి. ఏ.ఎం. రత్నం గొప్ప నిర్మాత. ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా వెనకడుగు వేయలేదు. సినిమాని నమ్మి ఇన్నేళ్ళు బలంగా నిలబడ్డారు. చిత్రాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ట్రైలర్ రాకముందు కొందరు ఈ సినిమా ఎలా ఉంటుందనే అనుమానాలు వ్యక్తం చేశారు. అందరి అనుమానాలను ట్రైలర్ పటాపంచలు చేసింది. ఈ సినిమాలో భరతనాట్యం నేపథ్యంలో ఒక సన్నివేశం ఉంటుంది. ఆ సన్నివేశం చిత్రీకరణ సమయంలో ఛాలెంజింగ్‌గా అనిపించింది .పీరియాడికల్ సినిమాలకు కీరవాణి పెట్టింది పేరు. పైగా ఆస్కార్ విజేత. వీరమల్లుకి అద్భుతమైన సంగీతం అందించారు. ముఖ్యంగా నేపథ్య సంగీతం గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు. 'తార తార', 'కొల్లగొట్టి నాదిలో' పాటలు నాకు బాగా నచ్చాయి.

# రామాయణంలో సీత పాత్రకి సాయి
# పల్లవినే తీసుకోవడానికి కారణం ఏంటి

భారతీయ పురాణేతిహాసం రామాయణం దశాబ్దాలుగా ఇటు వెండితెరపై, అటు బుల్లితెరపై ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉంది. ఇప్పటికే తెలుగుతో పాటు వివిధ భారతీయ భాషల్లో రామాయణగాథ పలుమార్లు దృశ్య మానం అయిన విషయం తెలిసిందే. తాజాగా నితేశ్ తివారీ దర్శకత్వంలో రామాయణం 'రామాయణ' పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంలో సీతారాముల పాత్రల్లో సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్నా రు. రావణాసురుడిగా కన్నడ అగ్ర నటుడు యష్ కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే తొలిభాగానికి సంబంధించిన యాభైశాతం చిత్రీకరణ పూర్తయింది. 2026 దీపావళి కాను కగా తొలి పార్ట్ విడుదల చేయనున్నారు .ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పటికే అన్ని వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పౌరాణిక చిత్రంలోని పాత్రల ఎంపిక, టెక్నికల్ టీమ్, విజన్ అన్ని కలిపి గ్రాండ్ లెవల్లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన చిన్న గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇటీవల చిత్ర యూనిట్ కీలక విషయాలు వెల్లడించింది. ఇందులో ముఖ్యంగా రణ్‌బీర్ కపూర్ మరియు సాయిపల్లవి ఎంపికపై ఆసక్తికర విషయాలు తెలియజేశారు. రణ్‌బీర్‌ను రాముడిగా తీసుకోవడం వెనుక కారణం



ఆయనలో ఉన్న అద్భుత నటనా నైపుణ్యం, సహజమైన ప్రశాంతత, ఆత్మవిశ్వాసం. రాముడి పాత్రక ఆయన సరిపోయాడని మేకర్స్ తెలి పారు. సాయిపల్లవిని సీతాదేవిగా ఎంపిక చేయ డం వెనుక కారణం ఏంటంటే ఆమె గ్లామర్ పాత్రలకి దూరంగా ఉండటం, అందం కోసం ఎలాంటి సర్జరీలు చేయించుకోకపోవడం వంటి కారణాలే ప్రధానమని చెప్పారు. కృత్రిమ అంద ంకన్నా సహజత్వమే పెద్దదని, ఆమె రూపం ఆ పాత్రను నమ్మదగినదిగా చేస్తుందని పేర్కొన్నా రు. రెండు పార్ట్‌లుగా రూపొందుతున్న రామా యణ మొదటి భాగం 2026లో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రెండో భాగం 2027 దీపావళికి విడుదల కాను ంది అని ఇప్పటికే నిర్మాతలు ప్రకటించారు. 'రామాయణ' కోసం దేశం మొత్తం ఎదురు చూస్తోంది. పాత్రల ఎంపిక, కథా నిర్మాణం, టెక్నికల్ డిపార్ట్‌మెంట్ పై భారీ నమ్మకం నెలకొంది. పౌరాణిక ఇతిహాసాన్ని అత్యాధునిక టెక్నాలజీతో తీసుకురాబోతున్నారు మేకర్స్.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794